# చేనేతల షెడ్లకు మరమ్మత్తులు కూడ చేయలేని దివాలాకోరు ప్రభుత్వం..

**కల్లూరు, మే 5, ప్రభాతవార్తః**
చేనేతల షెడ్లకు కనీసం మరమ్మత్తులు కూడ చేయలేని దివాలాకోరు ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. యువగళం పాదయాత్రలో భాగంగా యువ నేతలు, గోకులపాడు గ్రామస్థులు యువనేతను కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. పాణ్యం నియోజక వర్గం సల్కాపురం గ్రామస్థులు యువనేత లోకేష్‌ను కలిసి సమస్యలు విన్నవించారు. గ్రామంలో చేనేతలకు నిర్మించిన షెడ్ల పాడైపోయాయని, ఈకారణంగా వర్షాకాలంలో 300 చేనేత కుటుంబాలు పనులు ఆపే యాల్సి వస్తోందన్నారు. గతంలో నిర్మించిన ఎన్టీఆర్ సుజల స్రవంతి ప్లాంట్లు పాడు బెట్టారు. ఓసి, బిసి, ఎస్సీలకు శ్మశాన వాటికలను మంజూరు చేయాలన్నారు. ఉమ్మడి కుటుంబాలున్న ఇంటికి ఒక కుళాయి మాత్రమే ఇస్తున్నారు. ప్రశ్నించిన వారిపై హత్యయత్నం కేసులు అడ్డగోలుగా బనాయిస్తు న్నారు. పాణ్యం ఎమ్మెల్యే మమ్ములను చాల ఇబ్బందులు పెడుతున్నారని అన్నదమ్ముల మధ్య చిచ్చుపెట్టి కుటుంబాలను విడదీస్తు



న్నారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక బిసి కార్పొరేషన్ ద్వారా లోన్లు రావడం లేదని, అంగన్‌వ్వాడి కేంద్రాలు శిథిలావస్థ స్థితిలో ఉన్నాయన్నారు. పెద్ద పాడు నుండి వర్లకు గత ప్రభుత్వంలో మెటల్‌రోడ్డు మంజూరైందని వైసీపీ వచ్చాక దాన్ని నిలిపి వేశారన్నారు. సమస్యలన్ని సావధానంగా విన్న నారా లోకేష్ టిడిపి అధికారంలోకి వచ్చాక వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేసి తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం చూపుతామ న్నారు. గోకులపాడులో నిలిచిపోయిన ఎంపీయూపి స్కూల్ మెటల్‌రోడ్డు, డ్రైనేజీ, హౌసింగ్ బిల్లులు, పశువుల ఆసుపత్రి సమస్యలన్ని పరిష్కరిస్తామన్నారు.


# కర్నూలు । నంద్యాల వార్త

6 మే, 2023 శనివారం పేజీలు 4


## అసాంఘిక కార్యకలాపాలపై..
# నిఘా ఉంచండి
### - జిల్లా ఎస్‌పి కృష్ణకాంత్

**హాలహర్వి, మే 5, ప్రభాతవార్త :**
మండలంలోని అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచాలని జిల్లా ఎస్‌పి కృష్ణకాంత్ పోలీసులకు ఆదేశించారు. శుక్రవారం హాలహర్వి మండలం కర్ణాటక సరిహద్దులో ఉన్న క్షేత్రగుడి, చింతకుంట చెక్‌పోస్టులను ఆయన పరిశీలించారు. కర్ణాటక సరిహద్దులో ఉన్న సరిహద్దులో ఉన్న రహదారులు, గ్రామాలపై పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటకలో జరిగే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మండలం లోని క్షేత్రగుడి, చింతకుంట వద్ద చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆంధ్ర, కర్ణాటక నుంచి వచ్చే వాహనాలను తప్పనిసరిగా పరిశీలించి అక్రమ రవాణాను అరికట్టాలని ఆయన పోలీసులకు ఆదేశించారు. అలాగే సరిహద్దుల్లో అక్రమ మద్యం, ఇసుక అక్రమ రవాణా తదితర అసాంఘిక కార్యక లాపాలపై ప్రత్యేక దృష్టి ఉంచి అక్రమాలను అరికట్టా లని ఆయన సూచించారు. ముఖ్యంగా ఇసుక సరి హద్దు దాటకుండ ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో పోలీసులు పర్యటించి ఎప్పటికప్పుడు సమస్యలను తెలుసుకుని పరిష్కారా నికి చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక అక్రమ రవాణా, కర్ణాటక మద్యం, పేకాట తదితర చట్టవిరుద్ధమైన పనులు చేస్తే వారిపై వెంటనే కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. ఆయన వెంట ఆదోని డిఎస్పీ వినోద్‌కుమార్, ఆలూరు ఇంచార్జ్ సిఐ పార్థసారథి, ఆస్పరి ఎస్‌ఐ వరప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ గిద్దయ్య, గోవర్ధన్ తదితరులున్నారు.



# మునిసిపాలిటీలో.. కలెక్షన్ కింగ్..!



- ఎప్పుడు వస్తాడో.. ఎప్పుడు వెళ్లుతాడో.?
- అక్రమం.. పైసలిస్తే సక్రమం
- జిల్లా అధికారులు ఇటువైపు చూడండి



**ఎమ్మిగనూరు మునిసిపల్ కార్యాలయంలో మాత్రం మునిసిపాలిటీకి ఆదాయం తెచ్చిపెట్టే ఓ విభాగంలో అవినీతి రాజ్యమేలుతుంది. ఇలాంటి అవినీతి అధికారులకు కళ్లెం వేసేందుకు ఠాగూర్ సినిమా లాంటి నిజమైన మనిషి రావాలని ప్రజలు కోరుతున్నారు.**

**ఎమ్మిగనూరు, ప్రభాతవార్త :**

**- మునిసిపాలిటీలో కలెక్షన్ కింగ్.!**
అక్రమ నిర్మాణాలకు..అడ్డగోలు వసూళ్లకు ఆ విభాగం పెట్టని కోట..అధికారిక అనుమతులున్నా, మోకాలడ్డటం.. అనధికారిక నిర్మాణాలకు అనుమతు లివ్వడం అధికారులకు వెన్నతో పెట్టిన విద్య, అక్రమ కట్టాడాలను కూల్చివేతకు దూరంగా..కరెన్సీ కట్టలకు దగ్గరగా మునిసిపల్ అధికారులు వ్యవహరిస్తు న్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణ ప్రణాళిక విభాగం పురపాలక సంస్థకు గుండెలాంటిది. అక్రమ నిర్మాణాలకు సమస్యలు సృష్టించడం ఈ విభాగం ప్రత్యేకత అంటున్నారు పట్టణ ప్రజలు. పట్టణంలో అక్రమ నిర్మాణాలకు కొదవ లేకుండా పోయింది. పదుల సంఖ్యలో అనుమతి లేని భవనాలు వెలుస్తూనే ఉన్నాయి. పట్టణ ప్రణాళిక విభాగంలో ఓ అధికారి పైస్థాయి అధికారుల ఆదేశాల మేరకు అవినీతికి తెరలేపినట్లు సమాచారం. లక్షల్లో ముడుపులు చేతులు మారగానే..అక్రమ నిర్మాణాలు కూడ సక్రమం చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫలితంగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న బహుళ అంతస్తు భవనాలు, సెల్లర్స్ భవనాలతో పాటు, అక్రమ వెంచర్ల ఏర్పాటుతో కలెక్షన్ కింగ్ వల్ల పురపాలక సంస్థ ఆదాయానికి భారీగా గండి పడుతోందని పట్టణ ప్రజలు చర్చించు కుంటున్నారు. అనధికార నిర్మాణాలకు అండదండలు, అక్రమ భవనాల క్రమ బద్ధీకరణ, అడుగడుగునా ఆమ్యా మ్యాలు, అడిగినంత ఇవ్వకపోతే వివిధ అనుమతుల పేర్లతో ఇబ్బందులకు గురి చేయడం, లేదంటే పురపాలక కార్యలయం చుట్టూ చెప్పులు ఆరిగేలా తిప్పుకోవడం జరుగుతుందని భాదితులు ఆరోపిస్తున్నారు. ఇలా గతంలో టౌన్‌ప్లానింగ్ అధికారుల తీరుపై విసుగు చెందిన జనం ప్రభుత్వానికి ఫిర్యాదులు చేయడం జరిగింది. అవినీతి నిర్మూలన కోసం ప్రారంభించిన టోల్ ఫ్రీ నెంబర్‌కు భారీగా ఫిర్యాదులు అందినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా పలు మునిసిపాలిటీల్లో పెద్ద ఎత్తున సోదాలు నిర్వహించారు. ఇందులో ఎమ్మిగనూరు మునిసిపాలిటీ పరిధిలో కూడ కొన్ని భవనాలు అనధికారికంగా ఏర్పాటు చేసుకున్నట్లు గుర్తించడం జరిగింది. అయితే పైస్థాయి అధికారులు మునిసిపాలిటీ అధికారులు ఆ భవనాలను కూల్చి వేయాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే గత బదిలీపై వెళ్లిన మునిసిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం కూల్చి వేతకు వెనకడుగు వేసి వారితో ..

మన దేశంలో
అడుగడునా లంచం.. మునిసిపాలిటీ నీళ్లు రావటానికి లంచం.. ఇల్లు కట్టడానికి లంచం..కరెంట్ ఇవ్వటానికి లంచం.. ఆ కరెంట్ తియ్యకుండా ఉండటానికి లంచం.. రేషన్ కార్డుకి లంచం.. రేషన్ తీసుకొవడానికి లంచం.. రైతులకు రుణాలు ఇవ్వాలంటే లంచం.. ఆ రుణాలు కట్టలేని పరిస్థితిల్లో ఆస్తులు నిలుపుకోవాలంటే లంచం.. హస్పటల్లో బెడ్ కు లంచం.. తినే బ్రెడ్‌కు లంచం..ఆడపడుచు ఆపరేషన్ లేకుండా సుఖంగా ప్రసరించాలంటే లంచం.. బర్త్ సర్టిఫికేట్‌కి లంచం.. డెత్ సర్టిఫికేట్‌కి లంచం.. మనిషి పుట్టిన దగ్గర నుంచి చచ్చే దాక లంచం.. లంచం.. లంచం.. అగ్గి పెట్టెల దగ్గర నుంచి రైల్లు పెట్టెల దాకా అవినీతి నడుస్తుంటే.. బ్రతుకు రైల్లు ఏ పట్టాలు మీద నడపాలి సారి అని మెగాస్టార్ చిరంజీవి చెప్పిన డైలాగ్ పలువురి అవినీతి అధికారుల గుండెల్లో రైల్లు పరిగెత్తించింది.


● వివరాలు 2లో


## జిల్లా కలెక్టర్‌ను కలిసిన.. ఎల్లమ్మ దేవస్థాన చైర్మన్



**కర్నూలు రూరల్, మే 5, ప్రభాతవార్త :**
ఇటీవల నూతనంగా భాద్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ జి సృజనను శుక్రవారం వెంకాయపల్లె ఎల్లమ్మ దేవస్థాన చైర్మన్ బేతం కృష్ణుడు పూలబొకేను అందచేసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బేతం కృష్ణుడు మాట్లాడుతూ కర్నూలు మండలంలో వెంకాయపల్లె గ్రామ సమీపాన వెలసిన వెంకాయపల్లె ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకోవాలని కలెక్టర్ జి సృజనను జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు కలిసి ఆహ్వానించినట్లు తెలిపారు.

## ఆగిన బస్సులు.. పొంగిన వంకలు



**మద్దికెర, మే 5, ప్రభాతవార్త :**
మద్దికెర మండల కేంద్రంలో శుక్రవారం తెల్లవారుజామున కురిసిన అతి భారీ వర్షానికి వాగులు, వంకలు పొంగి పొర్లాయి. దీంతో రెండు ఏపిఎస్ ఆర్టీసి బస్సులు కూడా నిలిచిపోవడం జరిగింది. గ్రామంలో 9.5మి.మీల వర్షపాతం నమోదు కావడంతో ఎక్కడ చూసినా నేల తడి ముద్దయింది. తోటలో పంట వేసి రైతులు అధోగతి పాలయ్యారు. మట్టిమిద్దె గల గృహాల్లో నీరు ప్రవహించి ప్రజలు జాగరణ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఏకధాటిగా 6గంటల పాటు కురిసిన వర్షానికి కొత్తగా నిర్మాణం చేపడుతున్న జగనన్న కాలనీ కూడా జలమయమై ఇసుక కొట్టుకుపోవడం జరిగింది. దీంతో లబ్దిదారులు లబోదిబోమంటూ వారి పనుల్లో నిమగ్నమయ్యారు.



# అంగరంగ వైభవంగా రథోత్సవం..!
### - పోటెత్తిన భక్తజనం



**నేల ఈనిందా... ఆకాశం పొంగిందా అన్నచందంగా భక్తజనం పోటెత్తడంతో శ్రీదేవిభూదేవిసమేత శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శుక్రవారం సాయంత్రం బాజాభజంత్రీ, మంగళవాయిద్యాల నడుమ స్వామి, అమ్మవార్లు పల్లకిలో కూర్చోగా, దేవాలయం చుట్టూ ప్రదక్షణ చేసి ఆంజనేయస్వామి గుడి సమీపం నుంచి బయలుదేరగా, ఊరేగింపుగా వెళ్లి రథోత్సవంపై కొలువుదీరారు.**



**మిడుతూరు, మే05, ప్రభాతవార్త :**
అనంతరం గణపతిపూజ, ఇతర పూజా కార్యక్రమాలను, బలిదానం వంటి కార్యక్రమాలు సంప్రదాయ బద్ధంగా జరిగాయి. కాగా, జెడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి, మాజీ మార్కెట యార్డు చైర్మన్ తువ్వా చిన్నమలా రెడ్డి, సర్పంచ్ జయలక్ష్మమ్మ, ఉప సర్పంచ్ తువ్వా లోకేశ్వరరెడ్డి, తహసీల్దార్ సిరాజుద్దీన్ పూజలు చేసి రథోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జై శ్రీ లక్ష్మిచెన్న కేశవా అంటూ భక్తుల నినాదాలతో ఆ ప్రాంతం పోటెత్తగా రథం ముందుకుసాగి కూడలిలోని ఎల్‌జే బెంగళూరు బేకరీ వద్ద ఆగి, తిరిగి రథం యధాస్థానానికి చేరుకుంది. ఎన్నడూలేనివిధంగా తిరునాళ రథోత్సవానికి వేలాది మంది భక్తులు పోటెత్తగా అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు మిడుతూరుకు చేరుకున్న ఆడపడు చులు భవనాలపై కూర్చొని రథోత్స వాన్ని భక్తిశ్రద్ధలతో కనులారా వీక్షించి తన్మయులై స్వామి అమ్మ వార్ల ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ హరిసర్వో త్తమరెడ్డి, సర్పంచ్ స్వామిరెడ్డి, తువ్వా వెంకటనాగిరెడ్డి, రవికుమార్, రాముడు, వెంకటేశ్వర్లు, నందికొ ట్కూరు టౌన్ సీఐ విజయ్‌భాస్కర్, ఎస్‌ఐలు మారుతిశంకర్, ఓబులేష్, వెంకటసుబ్బయ్యలు, పోలీసు సిబ్బంది, పురోహితులు పాల్గొన్నారు.



## కన్నులపండుగగా ముచ్చుమర్రిలో జమ్ములపరమేశ్వరి గుడి, విగ్రహప్రతిష్ఠా

**: మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డి ఆద్వర్యంలో విగ్రహప్రతిష్ఠాకార్యక్రమం**



**పగిడ్యాల, మే 5, ప్రభాతవార్త :**
నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ముచ్చుమర్రిలో శుక్రవారం కన్నుల పండుగగా జమ్ములపరమేశ్వరి, గుడి, విగ్రహప్రతిష్ఠా కార్యక్రమము కన్నుల పండుగగా జరిగింది. మూడు రోజులుగా భక్తిశ్రద్ధలతో పూజాకార్యక్రమాలు నిర్వ హించిన అనంతరం మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డి అధ్వర్యంలో ముచ్చు మర్రి ఎత్తిపోతల పథకం సమీపంలో నూతనంగా నిర్మించిన జమ్ముల పరమేశ్వరి గుడిప్రతిష్ఠ, జమ్ముల పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ఠ, పరుశరాంవిగ్రహప్రతిష్ఠ, కలశం, ధ్వజ స్థంభము ప్రతిష్ఠాకార్యక్రమం జరిగింది డాక్టర్ బైరెడ్డి శబరి అధ్వర్యంలో మహిళలు భోనం కుండలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం ఉదయం 10.53 నిముషాలకు భక్తులు, ప్రజలు జమ్ములపరమేశ్వరీదేవి దర్శనం చేసుకు న్నారు. జమ్ములపరమేశ్వరి గుడిప్రతిష్ఠా, విగ్రహప్రతిష్ఠ, కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వేలాదిమంది ప్రజలు పాల్గొనడంతో అలయం సమీప ప్రాంత మంతా కిక్కిరిసి పోయింది. జమ్ములపరమేశ్వరీగుడి, విగ్రహప్రతిష్ఠా కార్యక్రమం అనంతరం ప్రజలకు అన్నధానకార్యక్రమం నిర్వహించారు. కులమతాలకు అతీతంగా ఈ కార్య క్రమంలో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డి, అయన సతీమణి బైరెడ్డి భారతమ్మ, బైరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి సతీమణి లతమ్మ, డాక్టర్ బైరెడ్డి శబరి అమె భర్త డాక్టర్ శివచరణ్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి నాగేశ్వరరావు, కాటం వెంకట్రామిరెడ్డి, స్వామిరెడ్డి, డాక్టర్ కరీంభాష, కొండెపోగు చిన్న సుంకన్న, ఆత్మకూరుడిఎస్పీ శ్రీనివాసరావు, నందికొట్కూరు రూరల్



సిఐ సుధాకరరెడ్డి గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు. ముచ్చుమర్రిలో భారీగా

**పోలీస్ బందో బస్తు :**
శ్రీజమ్ముల పరమేశ్వరి గుడిప్రతిష్ఠా, విగ్రహప్రతిష్ఠాకార్యక్రమాలు ఉన్నందున అత్యధిక సంఖ్యలో ప్రజలు హాజరుతారనీ భావించి ముందు జాగ్రత్తగా ఆత్మకూరు డిఎస్పీ శ్రీనివాసురావు, నందికొట్కూరు రూరల్ సిఐ అదేశాలమేరకు ముచ్చుమర్రి ఎస్ఐ నాగరాజు భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది.

## రూ.3.22 కోట్లు కళ్యాణమస్తు, వైయస్ఆర్ షాదితోఫా కింద జమ

**నంద్యాల, మే 5, ప్రభాతవార్తః**
జిల్లాలో వైయస్ఆర్ కళ్యాణమస్తు, వైయస్ఆర్ షాదితోఫా పథకాలు పేద ప్రజల పాలిట వరాలని పేద జంటల కుటుంబాల్లో వెలుగులు నింపే ఈకార్యక్రమం ముఖ్య మంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిచేపట్టి ఆదర్శప్రాయంగా నిలిచారని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ తెలిపారు. శుక్రావారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లె క్యాంపు కార్యాలయం నుంచి విడియోకాన్ఫరెన్స్ నిర్వహించి 2023 త్రైమాషికంలో వివాహం చేసుకున్న 12132 మంది అర్హులైన లబ్దిదారులకు రూ.83,49,30,000లు అర్ధికసాయాన్ని బటన్‌నొక్కి నేరుగా వారి



ఖాతాలో జమచేశారు. కలెక్టరేట్ కాన ఫ్రెన్స్ నుంచి విడియోలో కలెక్టరుతో పాటు ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, నంది కొట్కూరు ఎమ్మెల్యే తోగూరు అర్థర్, మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, మైనార్టీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హబిబుల్లా, డిఆర్‌డిఏ పిడి శ్రీదర్‌రెడ్డి, సాంఘీక సంక్షేమశాఖ డిడి చింతామణి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో 2వ విడతలో అర్హులైన 419 మంది లబ్దిదారులకు రూ.3,21,85,000లు జమచేశామన్నారు. గత ఫిబ్రవరి మొదటి విడతలో 273 మంది లబ్దిదారులకు రూ.2,34,20,000 జమచేశామన్నారు. ఈఏడాది జనవరి మార్చి త్రైమార్షికంలో పెళ్లి చేసుకున్నవారికి ఈనిదులు మంజూరు చేశామన్నారు. ఆళ్లగడ్డలో 51 మంది, బనగానపల్లె 57 మంది, నందికొట్కూరులో 85 మంది, డోన్‌లో 87 మంది, నంద్యాల్లో 53 మంది, పాణ్యంలో 25 మంది, శ్రీశైలంలో 61 మంది లబ్దిదారులకు వారి పెళ్లికూతురు తల్లుల ఖాతాల్లో నేరుగా జమచేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా

## వైభవంగా శ్రీ చక్ర మహాయంత్ర అర్చనాయజ్ఞ మహోత్సవం..





- యాగ కార్యక్రమంలో పాల్గొన్న ఎం.పి డాక్టర్ సంజీవ కుమార్
- టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి
- సీనియర్ రాజకీయ నేత కోట్ల హరిచక్రపాణిరెడ్డి
- కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి

**కోడుమూరు, మే 5, ప్రభాతవార్త ః**
స్థానిక ధర్మపురి క్షేత్ర శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ మహాయజ్ఞంలో భాగంగా శుక్రవారం జరిగిన శ్రీచక్ర మహాయంత్ర సామూహిక అర్చనాయజ్ఞ మహోత్సవ కార్యాక్రమాలు ఎంతో వైభవంగా సాగాయి. జిల్లాలోనే ప్రపథమముగా కోడుమూరు పట్టణ శివారులో అయ్యప్ప స్వామి భక్తుల ఆధ్వర్యంలో మహా మంత్ర యోగా కార్యాక్రమాలను నిర్వహిస్తున్నారు. హోమ యాగ కార్యక్రమాలను వేద పండితులైన రవిసింహా శాస్త్రీ, సుధీర్ స్వామి నేతృత్వంలో 150 మంది దంపతులతో శ్రీచక్రమహాయంత్ర అర్చనాయజ్ఞ మహోత్సవాలను నిర్వహించారు. ఈ యాగ కార్యక్రమాలకు కర్నూలు ఎంపి డాక్టర్ సంజీవ కుమార్, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, సినియర్ రాజకీయ నేత కోట్ల హరిచక్రపాణిరెడ్డి, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డిలు హజరయ్యారు. వీరంతా స్వామి సన్నధిలో ప్రత్యేక పూజలు గావించారు. ఇలాంటి మహారుద్ర చండీయాగాలు, శ్రీచక్ర మహాయంత్ర మహోత్సవ కార్యక్రమాలను నిర్వహించడం వల్ల కోడుమూరు ప్రజలకు ఎల్లవేళలా అంతా మంచి జరగాలనే లక్ష్యంతో శ్రీధర్మపురి, శ్రీ ధర్మశాస్త్ర ఆలయ కమిటి వారు తలపెట్టడంతో ప్రజలంతా హర్షిస్తున్నారు. ఇలాంటి యాగాలు ఎక్కడా జరగడం లేదు. అందుకే కోడుమూరులో జరుగుతున్న ఈ యాగ మహ మంత్రోత్సవ కార్యక్రమాలకు ఆయా గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. యాగ కార్యక్రమాల ముగింపు అనంతరం అయ్యప్ప స్వామి భక్త బృందం భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి క్షేత్ర శ్రీధర్మ శాస్త్ర ఆలయ కమిటి సభ్యులు నలబోలు భాస్కరరెడ్డి, కనికె గెలవప్ప, (చిట్టిబాబు), గడిగె గంగాధర్, జీతూరి రవి కుమార్, ఎ.సి.రఘు, బండా నాగరాజు, మాదుగుండు రాఘవేంద్ర, కాటెగారి గోపి, లద్దగిరి లక్ష్మన్న, అద్దుల నాగేశ్వరరెడ్డి, కొట్రా అశోక్ శెట్టి, జొన్నల గడ్డ కిరణ్ కుమార్, ఆకుల ధనుంజయ, పూలమామిడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లన్నను.. దర్శించుకున్న ఉపముఖ్యమంత్రి

**శ్రీశైలంప్రాజెక్టు, మే05, ప్రబాతవార్త :**
శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను శుక్రవారంనాడు ఏపి ఉపముఖ్యమంత్రి, దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారయణ సతిసమేతంగా మల్లన్న దర్శనార్ధం శ్రీశైలంకు చేరుకున్నారు. అతిది గృహం వద్ద వారికి దేవస్థానం ఈఓ లవన్న పుష్పగుచ్చం ఇచ్చి సాదర స్వాగతం పలికారు. తదనంతరం ఆలయ దర్శనార్థం చేరుకున్న వారికి రాజగోపురం వద్ద ఆలయ ఈఓ ఎస్.లవన్న, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. అనంతరం రత్నగర్భగణపతిస్వామి వారిని దర్శించుకున్నారు. తదుపరి శ్రీస్వామి అమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు.



# మునిసిపాలిటీలో.. కలెక్షన్ కింగ్..!

(మొదటి పేజీ తరువాయి ) : కాసులు తీసుకొని కన్నెత్తి చూడలేదనే విమర్శలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం.. బదిలీపై వచ్చిన అధికారైనా స్పందిస్తాడనుకుంటే పోరబడినట్లే..? ఎందుకంటే ప్రస్తుత అధికారి కూడ కాసుల వైపే మొగ్గు చూపుతున్నాడే తప్ప అక్రమాలపై కన్నెత్తి చూడటం లేదని, మునిసిపాలిటీకి మరో కలెక్షన్ కింగ్ వచ్చాడని పట్టణ ప్రజలు చర్చించు కుంటున్నారు.

**- ఎప్పుడు వస్తాడో..ఎప్పుడు వెళ్లతాడో..?**

నాదే ఆఫీసు..నా ఇష్టం వచ్చిన సమయానికి నేను వెళ్తా..నన్ను ఎవరేం చేయలేరు..అంటూ మునిసిపల్ కార్యాలయంలో ఓ కలెక్షన్ కింగ్ అధికారి జాడే కనిపించడం లేదని ప్రజలు తెలుపుతున్నారు. ఏ పని జరగాలన్న మునిసిపల్ కార్యాలయానికి ప్రజలు వెళ్తుంటారు. కానీ అందులో ఉన్న ఓ ఉద్యోగి మాత్రం సమయానికి కార్యాలయానికి రాకపోవడంతో వచ్చిన ప్రజలు ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు. ఎప్పుడు చూసినా ఆ విభాగంలో కుర్చీ ఖాళీగా దర్శనం ఇవ్వడంతో ఏం చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు సమయపాలనతో పాటు తమ విధులను సక్రమంగా నెరవేరుస్తారు..ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు మాత్రం సమయపాలన పాటించకుండా పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారు అంటే అతిశయోక్తి లేదు. ప్రభుత్వ కార్యాలయమే కదా తమ ఇష్టం వచ్చిన సమయానికి రావచ్చన్న ధీమాతో ఉద్యోగులు ఉండడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని జిల్లా అధికారులు సమావేశాల్లో మండల స్థాయి అధికారులను హెచ్చరిస్తున్నా.. ఎమ్మిగనూరు మునిసిపల్ కార్యాలయంలో మాత్రం ఓ అధికారి జిల్లా అధికారుల మాటలు భేఖాతర్ చేస్తూ..వేళా పాలా లేని విధులు నిర్వహిస్తున్నారని మునిసిపల్ కార్యాలయంకు వచ్చే ప్రజలు ఆరోపిస్తున్నారు. దీ ంతో దరఖాస్తు దారులకు సేవలు త్వరితగతిన అందడం లేదని దరఖాస్తు దారులు వాపోతున్నారు. దీనికి అధికారుల నిర్లక్ష్యం, అలసత్వం, సమన్వయ లోపం కారణమని తెలుస్తుంది. అయితే ఆ అధికారిని మందలించే వారు లేకపోవడంతో ఆ అధికారి ఆడిందే ఆట..పాడిందే పాటగా తయారైయిందని దరఖాస్తు దారులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా మునిసిపల్ కార్యాలయంలో పైస్థాయి అధికారికి అక్రమ కట్టడాలు, ఆక్రమ వెంచర్ల దారుల నుంచి వసూళ్లు చేసుకొని ముడుపులు ముట్టచెప్పడంతో ఆ అధికారి ఎప్పుడు వచ్చినా..ఎప్పుడు వెళ్లినా ప్రశ్నించడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## వైభవంగా సుంకులమ్మ జాతర

**మహానంది, మే 5, ప్రభాతవార్త:** మహానందిలోని ఈశ్వర్‌నగర్ కాలనీలో వున్న సుంకులమ్మ జాతర వైభవంగా నిర్వహించారు. ఈజాతరలో శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి, శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామనాయకులతో కొద్దిసేపు మాట్లాడి ఎమ్మెల్యే తిరిగి వెళ్లిపోయారు. ఆయన వెంట శ్రీశైలం నియోజకవర్గ సమన్వయ కర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, మండల కన్వీనర్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి తదివతరులు ఉన్నారు. మహానంది గ్రామంలో జాతర సందర భ్ంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ ఐ నాగేంద్రప్రసాద్ బందోబస్తు నిర్వహించారు.

## బెల్ట్‌షాప్ నిర్వాహకురాలు అరెస్ట్

**బేతంచెర్ల,మే5,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్‌ఎస్ రంగాపురం గ్రామంలో బెల్ట్‌షాప్ నిర్వహిస్తున్న మహిళను శుక్రవారం అరెస్ట్‌చేసినట్లు ఎస్ఐ శివశంకర్‌నాయక్ తెలిపారు.వివరాల మేరకు రంగాపురంలోని మద్దిలేటిస్వామి ముఖద్వారం వద్ద మోకాసి భాగ్యాలు అనే మహిళ అక్రమంగా మద్యం విక్రయిస్తుందన్న సమాచారంతో దాడిచేసి ఆమె వద్ద నుండి 10 మద్యం క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## కొత్తూరులో బనగానపల్లె ఎమ్మెల్యే పూజలు

**పాణ్యం, మే 5, ప్రభాతవార్త:** మండలంలోని కొత్తూరు సుబ్రమణేశ్వర ఆలయంలో శుక్రవారం బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రతే ్యక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ సిబ్బది ప్రధాన అర్చకులు సన్మానించి శాలువ కప్పారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు పంపిణి చేశారు.

## చెక్‌పోస్టులను తనిఖీ చేసిన సెబ్ ఎస్పీ

**- అక్రమంగా మద్యం సరఫరా కాకుండా చర్యలు**

**ఆదోనిటౌన్, మే05, ప్రభాతవార్త ;** కర్ణాటక ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఆంధ్ర-కర్ణాటక సరిహద్దు ప్రాంతాల చెక్‌పోస్టులను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, అక్రమంగా కర్ణాటక మద్యం సరఫరా కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని సెబ్ అడిషనల్ ఎస్పీ క్రిష్ణకాంత్‌పటేల్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని పెద్దహరివాణం, బాపురం సెబ్ చెక్‌పోస్టులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడున్న సిబ్బందికి తనిఖీలు పెంచి అక్రమ రవాణాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమ మద్యం సరఫరాపై ఎల్లప్పుడూ నిఘా ఉంచాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**హొళగుంద,మే 5,ప్రభాతవార్త :** శ్రీ జగద్గురు బసవేశ్వర విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వీరశైవ లింగాయత్ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం హొళగుందలో స్థానిక వీరభద్రేశ్వర స్వామి దేవాలయంలో ఆదోని వీరశైవ లింగాయత్ నాయకులు హొళగుంద వీరశైవ సంఘం నాయకులతో సమావేశం నిర్వహించి పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోని పట్టణంలో నేడు,రేపు జరిగే శ్రీ జగద్గురు బసవేశ్వర విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి సమస్త వీరశైవ నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. అలాగే విగ్రహ ప్రతిష్టాపనకు మాజీ సర్పంచ్ రాజాపంపన్నగౌడ్,శివశంకర్‌గౌడ్‌లు రూ.5,101లు విరాళం సమర్పించారు.

## అక్రమ కర్ణాటక మద్యాన్ని కలిగి ఉన్న వ్యక్తి అరెస్ట్

**ఆదోనిటౌన్, మే05, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలోని వాల్మీకినగర్‌లో నివాసముంటున్న బోయ శివ అనే వ్యక్తి అక్రమంగా కర్ణాటక మద్యాన్ని కలిగి ఉండడంతో అరెస్టు చేసినట్లు సెబ్ సీఐ హరిక్రిష్ణ శుక్రవారం విలేకరులకు తెలిపారు. శివ అనే వ్యక్తి వద్ద 23 కర్ణాటకలోని ఓసీ డీలక్స్ విస్కీ కలిగి ఉండగా పక్కా సమాచారం మేరకు అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. సదరు వ్యక్తిని రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యం తరలించినా, విక్రయించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్ఐ మధుసూదన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## నాటుసారా పట్టివేత

**దేవనకొండ,మే 5,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మాచాపురం గ్రామంలో నాటుసారాను పట్టుకున్నట్లు ఎస్ఐ భూపాలుడు శుక్రవారం విలేకర్లకు తెలిపారు. నాటుసారా విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారం తెలుసుకుని తమ సిబ్బందితో మాచాపురం గ్రామానికి చెందిన ఎరుకల వెంకటేష్ అనే వ్యక్తి నాటుసారా తయారు చేస్తుండగా అతన్ని అరెస్టు చేసి నాటుసారాకు ఉపయోగించిన 500లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి 8లీటర్ల నాటుసారాని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నింధితుడిని రిమాండ్ నిమిత్తం పత్తికొండ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచామన్నారు.

## రథోత్సవానికి తరలివెళ్లిన అశేష భక్తజనం

**హొళగుంద,మే 5,ప్రభాతవార్త :** హొళగుందలో స్థానిక దిడ్డి కాలనీకికి చెందిన అగ్రహారం బోయ కులస్తుల ఆరాధ్యదైవం కర్ణాటక రాష్ట్రంలోని తెక్కలకోట పట్టణంలో వెలసిన శ్రీ వరవిన మల్లేశ్వరస్వామి రథోత్స వానికి అశేష భక్తజనం తండోపతండాలుగా తరలివెళ్లారు. శ్రీ వరవిన మల్లేశ్వర స్వామి రథోత్స వం సందర్భంగా ప్రతి ఏటా మేటి కుంభం,బీరప్ప డోళ్లు,సకల వాయిద్యాలతో తరలివెళ్లడం పురాతన కాలం నుండి ఆనవాయితీగా వస్తోంది. దీంతో మండల కేంద్రం నుంచి పిల్లాపాపలతో కుటుంబ సమేతంగా మరియు కొత్తగా పెళ్లయిన నూతన వధూవరులు స్వామివారి దర్శనార్థం కాలినడకన తరలివెళ్లారు. అలాగే రథోత్స వానికి ఎద్దులబండ్లు,ట్రాక్టర్లు,ఆటోలు పెద్దసంఖ్యలో తరలివెళ్లాయి.

## వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి

**పత్తికొండ,మే 5,ప్రభాతవార్త :** పట్టణంలో వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక సిపిఐ కార్యాలయం నుండి బయలుదేరి నాలుగు స్థంబాల మంటపం వద్ద సమావేశం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా ఏర్పాటు చేయాలని,కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు ఆసుపత్రిలో నిర్వహించాలన్నారు. అలాగే నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

## గడ్డివాములు దగ్ధం

**బేతంచెర్ల,మే5,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎంబాయి గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రాత్రి నిప్పు పెట్టడంతో గడ్డివాములు దగ్ధమై రూ.1.30లక్షల నష్టం వాటిల్లినట్లు రైతులు శుక్రవారం వాపోయారు.గ్రామానికి చెందిన చిక్క పరమేశ్వరప్ప,జి.బసవరాజు అనే రైతులు పశుగ్రాసం కోసం కల్లంలో గడ్డినివాములుగా వేసుకున్నారు.అయితే గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో గడ్డివాములు కాలి బూడిదయ్యాయి.దీంతో తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు వాపోయారు.

## రైతులకు చిరుధాన్యాలపై అవగాహన సదస్సు

**బండిఆత్మకూరు, మే 5, ప్రభాతవార్త:** మండలంలోని ఈర్నపాడు రైతుభరోసాకేంద్రం నందు గ్రామ వ్యవసాయ సలహామండలి సమావేశం నిర్వహించి రైతులకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి స్వాతి మాట్లాడుతూ రైతులకు చిరుధాన్యాల సాగు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలిపారు. చిరుధాన్యాల వల్ల ఆరోగ్య ప్రయోజనాలు వివరించారు. చిరుధాన్యాల్లో పోషకవిలువల గురించి వివరించారు. ఈకార్య క్రమంలో గ్రామ నాయకులు, రైతులు వివిఏలు పాల్గొన్నారు.

## శ్రీహాజరత్ అబ్దుల్ గఫార్ ఉరుసు

**ఉయ్యాలవాడ, మే 5, ప్రభాతవార్త:** ఉయ్యాలవాడ మండలంలోని పుచ్చకాయలపల్లె సమీపంలో వున్న బాబానగర్‌లో శ్రీహాజరత్ అబ్దుల్ గఫార్‌షా ఖాద్రీ గారి ఉరుసు ఘనంగా నిర్వహించబడుతుంది. కడప జిల్లా కమలాపురంలో సమాధి నిష్టాగరిష్టులై అత్యంత దివ్యమహిమలు గల దయామయుడుగా పేరుగాంచిన నాల్గవ పీఠాధిపతి అయిన శ్రీహాజరత్ హాజీ జహురుద్దిన్ స్వామివారికి అత్యంత వైభవంగా ఆయన వారసులు శుక్రవారం గంధం నిర్వహించారు. శనివారం ఉరుసు అత్యంత వైభవంగా మేళతాళాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసందర భ్ంగా దర్గా వద్ద పక్కీర్‌సాహేబ్‌గారి విన్యాసాలు ఉంటాయని వారు అన్నారు.

## రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి

**ఆదోని రూరల్,మే 5,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధణాపురం ఉదయ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో మంది నిరుద్యోగులు ఉన్నారని నాలుగేళ్లు అవుతున్నా కూడా అరకొర జాబ్ నోటిఫికేషన్ ఏ మాత్రం సరిపోవడం లేదన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి నిలబెట్టుకుని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న జాబ్ నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండ కాలయాపన చేయడం దుర్మార్గమన్నారు. ఇది ఇలాగే కొనసాగితే నిరుద్యోగులంతా ఏకమై ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఎస్‌ఎఫ్ నాయకులు రెడ్డి,చిన్న,విజయ్,హరికృష్ణ,శ్రీనివాస పాల్గొన్నారు.

## రెజ్లర్లపై వేధింపులకు పాల్పడిన శరణ్ సింగ్‌ను అరెస్టు చేయాలి

**ఆదోని రూరల్,మే 5,ప్రభాతవార్త :** రెజ్లర్ క్రీడాకారిణిలపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపి బ్రిజ్ భూషన్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేయాలని ఎస్‌ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఢిల్లీలో రెజ్లర్లపై దాడులకి మద్దతుగా శుక్రవారం పట్టణంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపిని అరెస్టు చేసి తమకు న్యాయం చేయాలని దేశ రాజధానిలో ఆందోళనలు చేస్తున్న వారిపై మోడీ ప్రభుత్వం తీరు దారుణమన్నారు. భారతదేశ కీర్తిని ప్రపంచవ్యాప్తంగా విస్తరించేలా రెజ్లర్ల మహిళా క్రీడాకారులు బంగారు,కాంస్య పథకాలను ఒలంపిక్,టిక్యో ఒలంపిక్‌లో సాధిస్తుంటే వారికి అండగా నిలవాల్సిన రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ కంచే చేను మేసినట్లుగా కాపాడాల్సిన అధ్యక్షుడే వారిపై లైంగిక వేధింపులకు పాల్పడుతుంటే వారి సమస్యలను ఎవరు పరిష్కరించాలని ప్రశ్నించారు. జనవరి నెలలో ఆందోళనకు దిగితే ప్రభుత్వం కమిటీ వేసి విచారిస్తామని హామీ ఇచ్చి నాలుగు నెలలైనా పట్టించుకోకపోవడంతో కొద్దిరోజుల క్రితం ఏడుమంది మహిళా రెజ్లర్ క్రీడాకారిణులు సుప్రీం కోర్టును ఆశ్రయించారన్నారు. కోర్టు సైతం ఇది తీవ్రమైన ఆరోపణ తక్షణమే ఢిల్లీ పోలీసులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆక్షేపించిందన్నారు. అయినా సరే బిజెపి ఎంపిని కాపాడడం కోసం ఎలాంటి చర్యలు తీసుకోకుండ క్రీడాకారిణులపైన వారి కుటుంబ సభ్యులపైన దౌర్జన్యాలు,బెదిరింపులకు పాల్పడడం,ఆర్థికంగా సహకరిస్తామని ఆశపెట్టడం జరుగుతుందని ఆరోపించారు. భాదితులపైన దాడి చేసి చంపుతున్నా మోడీ ప్రభుత్వం స్పందించకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పటికైనా తక్షణమే బిజెపి ఎంపిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్‌ఎఫ్ఐ నాయకులు లక్ష్మన్న,గణేష్,రాజు,మహేష్,శాంతి, నాగరాజు,రామస్వామిలు పాల్గొన్నారు.

## ఏబిసిడి వర్గీకరణకై స్పష్టమైన వైఖరిని తెలియజేయాలి

**- ఎంఎస్‌పి జిల్లా కోకన్వీనర్ రాంకొండ వెంకటశ్వర్లు మాదిగ**

**తుగ్గలి,మే 5,ప్రభాతవార్త :** బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి ఈ నెల 7న హైదరాబాద్ నగరానికి వస్తున్న సందర్భంగా ఎస్‌సి ఏబిసిడి రిజర్వేషన్ల వర్గీకరణపై తన స్పష్టమైన వైఖరిని తెలియజేయాలని ఎంఎస్‌పి జిల్లా కోకన్వీనర్ రాంకొండ వెంకటశ్వర్లు మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ రవికుమార్‌లు అన్నారు. శుక్రవారం ఎంఎస్‌పి నాయకులతో కలిసి తుగ్గలిలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రిజర్వేషన్ల ఫలాలు 59ఉప కులాలకు జనాభా దమాషా ప్రకారంగా పంపిణీ చేసేవిధంగా లేఖలు రాయాలని వారు డిమాండ్ చేశారు. మందకృష్ణ మాదిగ సారథ్యంలో గత 28ఏళ్లుగా ఎస్‌సి రిజర్వేషన్ల వర్గీకరణపై ఎన్నో సుదీర్ఘమైన పోరాటాలు చేస్తుంటే అనేక జాతీయ,రాష్ట్ర పార్టీలు ఎస్‌సి ఏబిసిడి వర్గాకరణకై మద్దతు ఉన్నప్పటికీ బిఎస్‌పి కూడా తమ స్పష్టమైన వైఖరిని తెలుపుతూ మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహజన సోషలిస్టు పార్టీ జిల్లా నాయకులు పులికొండ మాదిగ,మండల కన్వీనర్ మారెళ్ల చిన్న అంజి మాదిగతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండ ఉత్సవాలు జరిపితే చర్యలు

**హాలహర్వి,మే 5,ప్రభాతవార్త :** మండలంలోని అమృతాపురం గ్రామ శివారంలో వెలసిన శ్రీ టోపి మారెమ్మ అవ్వ పూల రథోత్స వ ఉత్స వాలు అనుమతి లేకుండ నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆలూరు ఇంచార్జ సిఐ పార్థసారథి,హాలహర్వి ఎస్ఐ విజయ్‌కుమార్‌లు అన్నారు. శుక్రవారం శ్రీ టోపి మారెమ్మ అవ్వ పూల రథోత్స వ ఉత్స వాలు నిర్వహించాలని గూళ్యం, అమృతాపురం గ్రామాల ప్రజలు సిఐ,ఎస్ఐ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ టోపి మారెమ్మ అవ్వ ఆలయ ఆధిపత్యం కోసం అమృతాపురం,గూళ్యం గ్రామస్తుల మధ్య గతంలో ఘర్షణ జరిగిందన్నారు. ఈ విషయం కోర్టు పరిధిలో ఉందని కోర్టు తీర్పు వచ్చే వరకు దేవాలయ ఆధిపత్యం కోసం ఎవ్వరు ఘర్షణలు చేసుకోకూడదని ఆయన తెలిపారు. కావున అనుమతి లేకుండ రథోత్స వ ఉత్స వాలు జరిపితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అమ్మవారికి భక్తులు పూజలు చేసుకుని మొక్కుబడులు తీర్చుకోవాలని ఆయన సూచించారు. ఉత్స వాల నిర్వహణకు కోర్టు నుంచి తీర్పు వచ్చే వరకు ఇరు గ్రామాల ప్రజలు సమన్వయం పాటించాలని కోరారు. శ్రీ టోపి మారెమ్మ అవ్వ పూల రథోత్స వ ఉత్స వాలను దృష్టిలో ఉంచుకుని ఉదయం నుంచి సాయంత్రం 6గంటల వరకు బందోబస్తు నిర వ్హిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హొళగుంద ఎస్ఐ శ్రీనివాసులు,సచివాలయ మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలి

**దేవనకొండ,మే 5,ప్రభాతవార్త :** రైతులకు విత్తనాలు,ఎరువులు అమ్మిన తర్వాత తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని పత్తికొండ ఏడిఎ మోహన్ విజయ్‌కుమార్,వ్యవసాయాధికారి సురేష్‌బాబులు డీలర్లకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏడిఎ మాట్లాడుతూ డీలర్స్ టు డీలర్స్ విత్తనాలు అమ్మకూడదని పర్మిషన్ ఉన్న కంపెనీలను మాత్రమే అమ్మాలన్నారు. ముఖ్యంగా రైతులు లూజు విత్తనాలు కొనుగోలు చేయరాదన్నారు. విత్తనాలుకొన్న రశీదు,ప్యాకెట్ పంట చివరి వరకు దగ్గర ఉంచుకోవాలన్నారు. ఎవరైనా లూజు విత్తనాలు అమ్మితే డీలర్ల లైసెన్స్ రద్దు చేసి క్రిమినెల్ కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు జయరాం,యోగి,రంగన్నలు పాల్గొన్నారు.

## నిరంతర స్ఫూర్తి ప్రధాత కార్ల్ మార్క్స్

**దేవనకొండ,మే 5,ప్రభాతవార్త :** సమాజంలో పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ యొక్క క్రమబద్ధమైన,చారిత్రకమైన విశ్లేషణలను రూపొందించిన మహనీయుడు కార్ల్‌మార్క్ స అని సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి ఎం నర్సా రావు,సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయం నందు సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో పట్టణ కార్యదర్శి నెట్టెకల్ అధ్యక్షతన కార్ల్‌మార్క్ స 205వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోపిడిలేని సమసమాజ నిర్మాణమే ఆశయంగా కారల్‌మార్ క్స పనిచేశాడని గుర్తుచేశారు. సాదారణ కుటుంబంలో జన్మించిన కారల్‌మార్క్స ప్రపంచానికే దిక్సూ చిగా మారి మానవ మనుగడ కోసం అహర్నిషలు పాటుపడిన మహా సాత్విక వేత్త,సిద్ధాంత కర్త అని కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది మేధావుల ఊహకందని పలుక్రియాశీలక సందేహాల నివృత్తికి మార్క్స మేధావి ఆలోచనలు ఆచరణ చూపించామన్నారు. నేటితరం ప్రజలు,యువత కార్ల్ మార్క్స సిద్ధాంతాలు అమలయ్యేలా చూడాలని సూచించారు. పీడిత వర్గ ప్రయోజనాల కోసం పోరాటమే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అని పిలుపునిచ్చారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని వాటిని తిప్పికొట్టేందుకు మార్ క్స స్ఫూర్తితో పోరాటాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు ప్రసాద్,రామాంజనేయులు,భాస్కర్,అబ్బాస్, శ్రీనివాసులు,రాజు,మస్తాన్,రామాంజి,కోదండ తదితరులు పాల్గొన్నారు.

## పౌర్ణమి పూజలు

**మద్దికెర,మే 5,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని గ్రామ శివారులో వెలసిన వెంకప్పస్వామి ఆరాధన శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. పౌర్ణమి పురస్కరించుకుని ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు. అలాగే శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయం నందు పౌర్ణమి సందర్భంగా స్వామి వారికి పంచామృతాభిషేకం,అర్చనలు,విశేష పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## నేటికి అందని జీతాలు.. పెన్షన్లు

**నంద్యాల విద్య , మే 5, ప్రభాతవార్త:** జిల్లాలో 5వ తేది దాటినప్పటికి నేటికి జీతాలు పెన్షన్లు అందక ఉద్యోగస్థులు, పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతినెలలో 10వ తేది దాటితే గాని జీతాలు, పెన్షన్లు పడని వైనంపై ప్రభుత్వ సంఘ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, పెన్షనర్లసంఘం తీవ్ర అందోళన చేసినప్పటికి ఫలితం లేకపోవడం విశేషం. బ్యాంకుల్లో ఇంటిరుణాలు, విద్యారుణాలు, పర్స నల్ రుణాలు తీసుకొన్న వారు 5వ తేది అయినప్పటికి బ్యాంకుల్లో సొమ్ము లేకపోవడంతో చెక్కులు బౌన్స్ అయి తిరిగి అపరాధ రుసుం చెల్లించాల్సి వస్తుందన్నారు. పెన్షనర్లు మందులు కొనడానికి, నిత్యావసర సరుకుల కొనుగోలుకు అప్పులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల ముందు ఇలాంటి దుస్థితి ఏర్పడడంతో విశ్రాంత ఉద్యోగులు, ఉపాధా ్యయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అనారోగ్యం భారీన వున్నవారిని దృష్టిలోపెట్టుకొని పెన్షనర్లకు పెన్షన్లు జీతాలు వేయాలని కోరుతున్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**బనగానపల్లె,మే5,ప్రభాతవార్త:** ఈనెల 9వ తేది నుండి 25వ తేది వరకు మోడల్ స్కూల్‌లో 6వ తరగతిలో ప్రవేశానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని బనగానపల్లె ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రామలక్ష్మి తెలిపారు.2023-24 విద్యా సంవత్స రానికి 6వ తరగతిలో చేరే విద్యార్థులకు ప్రవేశపరీక్ష ఆధారంగా రిజర్వేషన్లకు అనుగుణంగా ప్రవేశాలు కల్పించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని బనగానపల్లె మండల పరిధిలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఓసీ,బీసీ విద్యార్థులు రూ.150,ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు రూ.75లు ఆన్‌లైన్‌లో చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 11వ తేదిన విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఓసీ,బీసీ విద్యార్థులు 1-9-2011 నుండి 31-8-2013 సంవత్స రాల మధ్యలో జన్మించి ఉండాలని ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు 1-9-2009 నుండి 31-8-2013 సంవత్స రాల మధ్యలో జన్మించి ఉండాలని ఆమె తెలియజేశారు.

## చిరుధాన్యాలపై అవగాహన



**గడివేముల, మే05, ప్రభాతవార్త ;** మండలంలోని దుర్వేసి, పెసరవాయి గ్రామాల్లో శుక్రవారంనాడు గ్రామ వ్యయసాయ మండలి సమావేశంలో చిరుధాన్యాలైన జొన్న, రాగులు, కొర్రలు, సజ్జలు, సామలు, ఆర్కేలు వీటి ప్రాముఖ్యతను రైతులకు మండల వ్యవసాయ అధికారి హేమసుందర్‌రెడ్డి తెలియజేస్తూ ఆరోగ్యపరమైన విలువలను వివరించారు. వీటిలో పీచు పదార్థము, మాంసపుకృతులు, ఖనిజాలు, ఇనుము, సున్నము అధిక మోతాదులో ఉంటుంది కనుక ఆరోగ్యకరమైన సమసయలు ఎటువంటివి రాకుండా వీలుంటు ందన్నారు. మన దిన ఆహారంలో కచ్చితంగా చిరుధాన్యాలు ఒకపూట ఉండేటట్లు చూసుకోవాల్సి ందిగా తెలియజేశారు. చిరుధాన్యాల విస్తీర్ణాన్ని కూడా పెంచాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందచేసిన బివి



**ఎమ్మిగనూరు క్రైం,మే 05 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు మండల పరిధిలోని సోగ నూరు గ్రామంలో దళిత నేత నత్తినియేల్ ఇటీవల అకాస్మత్తుగా గుండెపోటుకు గురై మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బివి.జయనాగేశ్వర రెడ్డి ఆర్థిక సహాయం మృతుని కుటుంబ సభ్యులకు అందచేశారు. శుక్రవారం సోగనూరు గ్రామంలో పర్యటించి నత్తానీయేల్ స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ఆర్థిక సహాయం అందించి వారికి తెలుగు దేశం పార్టీ తరుపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## 9న సీజ్ చేసిన వాహనాలు బహిరంగ వేలం..

**: సెబ్ సిఐ జయరాం నాయుడు**



**ఎమ్మిగనూరు క్రైం,మే 05 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ఎక్సైజ్ కేసులలో సీజ్ చేయబడిన వాహనాలకు సెబ్ జాయింట్ డైరెక్టర్ కృష్ణకాంత్ పటేల్ ఆదేశాల మేరకు ఈనెల 9వ తేదిన ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం ఎమ్మిగనూరు సెబ్ పోలీసు స్టేషన్ ఆవరణంలో నిర్వహిస్తున్నట్లు సెబ్ సిఐ జయరాం నాయుడు ఓ ప్రకటనలో తెలియచేశారు. వేలంలో పాల్గొనే వ్యక్తులు తగిన ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గోనాలని తెలిపారు.

## కార్ల్‌మార్క్ ఆశయ సాధనకై పోరాటాలు



**నందికొట్కూరు,మే 5,ప్రభాతవార్త:** పెట్టుబడిదారుల నుండి శ్రామికుల విముక్తి కోసం సమాన పనికి సమాన వేతనం లభించే విధంగా కృషి చేసిన కార్ల్‌మార్క్ ఆశయ సాధన కోసం పోరాడుదామని సిపిఐ జిల్లా నాయకులు వి.రఘురాంమూర్తి పిలుపు నిచ్చారు. శుక్రవారం స్తానిక పార్టీ కార్యాలయంలో కార్ల్‌మార్క్ 205వ జయంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ప్రపంచ మానవజాతికి మార్గదర్శకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్‌బాబు, ఏఐఎస్‌ఎఫ్ నాయకులలు ఎం.శ్రీనువాసులు, మహానంది, వీరేంద్ర తదితరు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో దీక్ష కళాశాల జయభేరి..!





**ఎమ్మిగనూరు క్రైం, మే 05 ప్రభాతవార్త:** ఏప్రిల్ 26న విడుదలైన ఇంటర్ ఫలితాల్లో దీక్ష కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు జయభేరి మోగించారు. ఎమ్మిగనూరు టౌన్ టాపర్లుగా దీక్ష విద్యార్థులు ప్రతిభ చాటారు. ద్వితియ సంవత్స రంలో పి.సింధుజ(ఎంపిసి)లో 985, పి.షణ్ముఖ ప్రియ (సిఈసి)లో 949, ప్రథమ సంవత్స రంలో కె.జునేర(సిఈసి)లో 453, సల్మా(బైపిసి)లో 431 మార్కులతో టౌన్ టాపర్లుగా ప్రతిభను చాటారు. ది ్వతీయ సంవత్స రంలో జాహ్నవి(బైపిసి)లో 977, ప్రథమ సంవత్స రంలో అక్షిత9ఎంపిసి)లో 458 మార్కులతో కళాశాల టాపర్లుగా నిలిచారు. ద్వితియ సంవత్స రంలో 950 కంటే అధికంగా 13మంది, 900 కంటే అధికంగా 39మంది,800 కంటే అధికంగా 84 మంది, 700 కంటే అధికంగా 136 మంది, 600 కంటే అధికంగా 192 మంది, 500కంటే అధికంగా 277మంది ప్రతిభను చాటారు. అలాగే ప్రథమ సంవత్స రంలో మార్కులలో 450 కంటే అధికంగా 5మంది, 400 కంటే అధికంగా 37మంది, 300 కంటే అధికంగా 139మంది, 200కంటే అధికంగా 247 మంది విద్యార్థులు ప్రతిభను చాటారు. ఈసంధర్భంగా కళాశాల సిఓఓ సుజనా రెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించడంలో దీక్ష కళాశాల ముందు ఉంటుందని, ఎమ్మిగనూరులో గల కార్పోరేట్ కళాశాలల కన్నా మంచి మార్కులు సాధించి నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఆదేవిధంగా కళాశాల సీఈఓ తిరుమల రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు కంటే అతి తక్కువ ఫీజుతో కార్పోరేట్ స్థాయిని మించి నాణ్యమైన విద్యను దీక్ష కళాశాల అందిస్తుందని, మంచి మార్కులు సాధించినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్స రం 20 శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అనంతరం ఉపాధ్యయ బృందం విద్యార్థులను అభినందించారు.

## పగిడ్యాల ఎపి మోడల్‌స్కూల్‌లో 6వతరగతి ప్రవేశానికి దరఖాస్తులకు స్వీకరణ

**- ప్రిన్సిపాల్ సుజన**



**పగిడ్యాల, మే 5,ప్రభాతవార్త :** పగిడ్యాల ఎపి మోడల్‌స్కూల్‌లో 2023-2024 విద్యాసంవత్స రానికి 6వ తరగతిలోప్రవేశానికి దరఖాస్తు లను అసక్తిగల విద్యార్థు ల నుండి స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సుజన తెలి పారు. శుక్రవారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీలకు రూ. 75లు, ఓసి,బీసిలకు రూ. 150లు ఫీజుచెల్లించి ఈ నెల 9వతేదీ నుండి 25వ తేదీవరకు దరఖాస్తులను అన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ప్రవే శపరీక్ష జూన్ నెల 11వతేదీ పగిడ్యాల ఎపిమోడల్‌స్కూల్‌లో ఉదయం 10గం టల నుండి 12గంటలవరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకా శాన్ని ఆసక్తిగలవిర్థులు సద్వినియోగంచేసుకోవాలనీ ప్రిన్సిపాల్ సుజన కోరారు.

## మున్సిపల్ అధికారుల వింత సమాధానాలు

**-ఓ అడ్వకేట్ అడిగిన సమాచారహక్కు చట్టంలో లోప భూఇష్ట వివరణలు**



నంద్యాల, మే 5, ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో అధికారుల తీరులో ఎలాంటి మార్పురాకపోవడం విశేషం. పట్టణ పురపాలక శాఖ అధ్వర్యంలో అవినీతి అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని గతంలో అనేక ఫిర్యాదులు ఉన్నతాధికారులకు చేరాయి. దాంతో విజిలెన్ స, ఎసిబి దాడులు చేసినప్పటికి సాక్షాత్తు జిల్లా కలెక్టరు అకస్మిక తనిఖీలు చేపట్టినప్పటికి అధికారుల్లో ఇసుమంతకూడ మార్పురాకపోవడంతో పట్టణంలోని మేధావులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్లితే నంద్యాల పట్టణానికి చెందిన ఎం రామకృష్ణ అనే అడ్వకేట్ మున్సిపల్ శాఖలోని పలు పనులపై సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు అడిగారు. ఆర్టీఐ యాక్టు 2005 ప్రకారం ఇచ్చిన సమాచారంలో స్పష్టత లేదని రామకృష్ణ ప్రభాతవార్తతో వాపోయారు. నంద్యాల టౌన్‌లో మినరల్ వాటర్ ప్లాంట్‌లు ఎన్ని ఉన్నాయి. వాటికి అనుమతులు ఇచ్చిన అధికారులు ఏవరు అని అడిగినప్రశ్నకు, పట్టణం నందు 58 మినరల్ వాటర్‌ప్లాంట్లు ఉన్నాయని మున్సిపాలిటి నుంచి ఎలాంటి అనుమతులు ఇచ్చి ఉండలేదని వివరణ ఇచ్చారు. మినరల్ ప్లాంటు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ నియమ నిబంధనలు ఏమిటి వాటి యొక్క వివరాలు తెలపండి అని అడిగిన ప్రశ్నకు అధికారులు ఇచ్చిన సమాధానం సమాచారం లభ్యత లేదు అని ఇవ్వడం హస్యాస్పందంగా ఉందని రామకృష్ణ పేర్కొన్నారు. మెయింటెషన్స్, నిర్వహణ బాధ్యత లేక వాటర్ ప్లాంట్‌లను ఎన్ని రోజులుగా మూసివేయబడినవి వాటియొక్క వివరాలు అడిగినప్పుడు నందమూరినగర్, వైయస్‌ఆర్‌నగర్, పార్కురోడ్డు, నూనెపల్లెలోని ఎంపిడిఓ అఫీసు, పివి నగర్, సబ్‌జైలు, నడిగడ్డ, సర్వేపల్లి రాధకృష్ణపార్కు, నర్సు క్వాటర్స్, నివర్తినగర్ అని సమాధానం ఇచ్చారు. ఎంపీ, ఎమ్మెల్యే, ప్రభుత్వ నిధుల నుంచి ఎన్ని వాటర్ ప్లాంట్‌లను నంద్యాల పట్టణం నందు నియమించి ఉన్నారు వాటి వివరాలు అడిగినప్పుడు ఎంపీ ల్యాండ్ స నిధుల నుంచి 20 వాటర్‌పా ్లంట్‌లను నంద్యాల పట్టణం నందు నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈ వివరాలన్ని సమాచార హక్కు చట్టంతో అడిగినప్పుడు వింత సమాచారం ఇవ్వడంలో మున్సిపల్ అధికారులు ప్రతే ్యకతను చాటుకున్నారని రామకృష్ణ పేర్కొన్నారు.

## 7 మంది వైద్యాధికారులకు మెమోలు జారీ

**నంద్యాల, మే 5, ప్రభాతవార్త:** జిల్లాలోని 7 మంది ప్రాధమిక ఆరోగ్యకేంద్రాల్లో పనిచేసే వైద్యాధికారులకు విధుల పట్లనిర్లక్ష్యం వహించారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి రాగిరి వెంకటరమణ మెమోలు జారీచేశారు. మెమోలు జారీ అయిన పిహెచ్‌సి వైద్యాధికారుల్లో రేవనూరు, బైర్లూటి, టంగుటూరు, పలుకురు, దీబగుంట్ల, పేరుసోముల, కొట్టాల చెరువు వారు ఉన్నారు. గురువారం సాయంత్రం 4 గంటలకు జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించినప్పటికి వీరు హాజరుకాకపోవడంతో విధులను నిర్లక్ష్యంచేశారనే భావనతో ఈమెమోలు జారీచేశారు. ఈఏడు మంది వైద్యాధికారులు మూడు రోజుల్లో మెమోకు సంజాయిషీ ఇచ్చుకోవాలని లేనిచో సిసిఏ రూల్స్ ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని వైద్య ఆరోగ్యశాఖాధికారి వెంకటరమణ తెలిపారు. ఈసమాచారాన్ని జిల్లాకలెక్టరుకు, రా ష్ట్ర ఉన్నతాధికారులకు చేరవేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**కౌతాళం, మే05, ప్రభాతవార్త ;** అక్రమంగా కర్ణాటక మద్యాన్ని మండలంలోని కుంబలనూరు గ్రామానికి చెందిన ఈరన్న అనే వ్యక్తి తరలిస్తుండగా అరెస్టు చేసినట్లు ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి శుక్రవారం విలేకరులకు తెలిపారు. కర్ణాటక రాష్ట్రం సిరుగుప్ప తాలూకా మురవాని గ్రామం నుంచి అక్రమంగా కర్ణాటక మద్యం తీసుకొస్తుండగా ఈరన్నని పట్టుకుని అతని వద్ద నుంచి 90 ఎం.ఎల్. పరిమాణం గల 480 (5బాక్సులు), ఒరిజినల్ ఛాయిస్ డీలక్స్ విస్కీ కర్ణాటక టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అలాగే సదరు 480 టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు చెప్పారు. కర్ణాటక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎవరైనా కర్ణాటక మద్యాన్ని కలిగి ఉన్నా, అమ్మినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని ఆయన హెచ్చరించారు.

## నేటి నుండి భీమలింగేశ్వరస్వామి ఉత్సవాలు

**నందవరం, మే 5, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నందవరంలో వెలిసిన భీమలింగేశ్వరస్వామి పెద్దదేవర ఉత్సవాలు పెద్ద ఎత్తున జరగడానికి నిర్వాహకులు ఏర్పాటు చేశారు. సుమారు 120 సంవత్సరాల క్రితం దేవర మహోత్సవాన్ని ఈగ్రామంలో జరిపారు. తిరిగి ఇప్పుడు ఈకార్యక్రమాన్ని జరుపుతున్నామని దేవాలయ పెద్దలు తెలిపారు. భీమలింగేశ్వరస్వామి పల్లకీ హెచ్ మురవాని గ్రామం నుంచి చౌడేశ్వరీ దేవి పల్లకీ సుగురు గ్రామం నుంచి వీరన్న పల్లకీ చిన్నయాట, కే తిమ్మాపురం నుండి వీరప్పస్వామి పల్లకీలు తుంగభద్రనది వైపు వెళ్తున్నాయని పెద్దలు తెలిపారు. శనివారం వైశ్యశుద్దపాండ్యమిరోజున స్వామివారికి పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం వంటి పూజలు నిర్వహించి గ్రామంలో ఉన్న చౌడేశ్వరీమాత దేవాలయం వద్ద పల్లకీసేవ అశేషజనవాహిని మధ్య కుంభకళశాలతో ఢమర నాథాలతో జరుగుతుందన్నారు. సాయంత్రం బండి రథోత్సవం నిర్వహించబడుతుంది. మూడవ రోజు పూజ నిర్వహిస్తారు. దేవరమహోత్సవానికి వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు వెండికొండల అన్నదాన ప్రసాదాలు జరుగుతాయన్నారు. ఉత్సవాలకు పాల్గొన్న భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామంలో పెద్దలు ప్రత్యేక ఏర్పాటు చేశారు. భోజన కార్యక్రమంతో తాగునీటి సౌకర్యం గ్రామసర్పంచ్ తోట సావిత్రి, మండల వైసీపీ కన్వీనర్ గ్రామ ఉప సర్పంచ్ జే శివారెడ్డి ప్రత్యేక ట్యాంకర్లను ఏర్పాటుచేసి తాగునీరు అందిస్తున్నట్లు కురువసంఘం పెద్దలు తెలిపారు. శివారెడ్డి గౌడ్ ముందుండి కార్యక్రమం నడిపిస్తున్నారన్నారు. దేవర ఉత్సవానికి వచ్చే భక్తుల కోసం జనసందోహం ఉన్న కారణంగా ప్రధాన రహదారి గుండా రాకపోకలకు ఇబ్బందికరమని రెండు రోజుల వరకు ఆటోలు, లారీలు ఇతర వాహనాలకు వేరే రహదారుల గుండా వెళ్లాలని ప్రజలు తెలుపుతున్నారు. ప్రజల యొక్క కోరికలు మన్నించి రాకపోకలకు ప్రత్యేక ఏర్పాటు చేశారు. ఈదేవర ఉత్సవాలకు 75 గ్రామాల పరిధిలో కురువసంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిప్ ఐయల్‌పీ ఆధ్వర్యంలో గ్రీన్‌బోర్డ్స్ పంపిణీ

**కౌతాళం, మే05, ప్రభాతవార్త ;** మండలంలోని ఆర్డిప్ ఆధ్వర్యంలో స్థానిక సీఎస్ఐ చర్చి ఆవరణలో నల్లబోర్డులు పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. గ్రామంలో చర్చి ఆవరణలో ప్రతిరోజూ సాయంత్రం ట్యూషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసి 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు బోధించడం జరుగుతుందన్నారు. ఏఆర్‌డీప్ డైరెక్టర్ స్వామిదాసు మాట్లాడుతూ గ్రామంలో పిల్లలకు మంచి విద్యాబోధన అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు, సిబ్బంది రాజేష్, హంపయ్య, ప్రసాద్, యేసప్ప తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను సీజ్ చేసిన అధికారులు

**మంత్రాలయం, మే 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం గ్రామంలో అధిక లోడుతో వెళుతున్న వాహనాలను సీజ్ చేసినట్లు ఆదోని ఏఎంవిఐ(అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్) సుధాకర్‌రెడ్డి శుక్రవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు సాధారణ వాహనాల తనిఖీలలో భాగంగా వాహనాలను తనిఖీ చేసినట్లు చెప్పారు. అధిక లోడ్‌తో వెళుతున్న రెండు వాహనాలు, ప్రభుత్వానికి చలానా కట్టని రెండు వాహనాలు మొత్తం నాలుగు వాహనాలను సీజ్‌చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఉంచినట్లు తెలిపారు. సుమారు రూ.70,000 వాహనాలకు జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. వీరివెంట సిబ్బంది మహమ్మద్ అజాం తదితరులు ఉన్నారు.

## క్షేత్ర గ్రామ దేవతకు విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, మే05, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారంనాడు ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేష పూజ జరిపించబడింది. ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం, విశేష అర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారిని చివరలో కుడివైపు ఉత్తరముఖంగా ఉంది. చతుర్భుజాలు కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన ఢమురుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణ పతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గందోదకం, పుష్పోదకం, విశేషఅబిషేకం అర్చనను నిర్వహించబడ్డాయి.

## సర్కారిసేవగా పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు, మే05, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామి అమ్మవార్లకు పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో(సర్కారి సేవగా)జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు నిర్వహించారు.

## వైభవంగా శ్రీ విజయదేర్గాదేవి రథోత్సవం

### - అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

**మంత్రాలయం, మే 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రచ్చుమర్రి, మాధవరం గ్రామాల మధ్య వెలసిన శ్రీ విజయదుర్గాదేవి రథోత్సవం శుక్రవారం అశేషభక్తుల మధ్య వైభవంగా జరిగింది. ఈ రథోత్సవంలో భాగంగా అమ్మవారికి ఉదయం నుండే ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆకుపూజ, గంగాపూజ, మంగళ హారతి తదితర పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవంలో పాల్గొన్న భక్తులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఈ వేడుకల సందర్భంగా అమ్మవారి దేవాలయాన్ని వివిధ రకాల పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. సాయంత్రం అధిక సంఖ్య భక్తుల మధ్య ఈ రథోత్సవాన్ని నిర్వహించారు. తరలివచ్చిన భక్తులకు ఉచిత అన్నదాన ం ఏర్పాటు చేశారు.

## వార్డు అభివృద్దే ధ్యేయం

### : వార్డుమెంబర్ ఉషా చంద్రశేఖర్‌గౌడ్

**మద్దికెర, మే 5, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలోని జెండా కట్ట దగ్గర, కల్వర్లు మరియు మురుగు కాలువ పనుల అభివృద్ధి చేపట్టి గ్రామాభివృద్ధికి తోడ్పడతానని వార్డుమెంబర్ ఉషా చంద్రశేఖర్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ఈ కాలువలు ఎంతో ఇబ్బందికరంగా ఉన్నాయని ఇక్కడ మురుగునీరు నిల్వ చేరి అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఈ విషయాన్ని సర్పంచ్ బండారు సుహాసిని దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అక్క పనులు గుర్తించి త్వరలోనే పనులు చేపట్టమని సర్పంచ్ ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఐదవ వార్డు అభివృద్దే తన ధ్యేయమని ఎల్లవేళల అభివృద్ది చేయడానికి కృషి చేస్తానన్నారు.

## చిరుదాన్యాలతో బహుళ ప్రయోజనాలు

**కోవెలకుంట్ల, మే 5, ప్రభాతవార్త :** మనము నిత్యము భుజించే అహారములో చిరుదాన్యాలు వాడటము ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలని దొర్నిపాడు ఎఓ శ్రీకృష్ణ రైతులకు సూచించారు. శుక్రవారము మండల పరదిలోని గుండుపాపల, చాకరాజువేముల, కొత్తపల్లె, డబ్యుగోవిందిన్నె గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం అదేశాల మేరకు రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అవగాహణ కల్పించారు. ముఖ్యంగా 2023లో కేంద్ర ప్రభుత్వం అంతర్ జాతీయచిరుదాన్యాల సంవత్సరముగ ఖనామకరణము చేసిందన్నారు. ఈ చిరుదాన్యాల వల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. మనము నిత్యము భుజించే అహారముల చిరుదాన్యాలు వాడటముఅలవాటు చేసుకోవాలని కోరారు. అలాగే చిరుదాన్యాలతో వంట పోటీలు కూడ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అలాగేమీ పొల్లాల్లో చిరుదాన్యాల సాగు విస్తీరణము పెంచాలని చెప్పారు. ఇంకా పియం కిసాన్ ఈయుకేవై చేయించుకోని వారు వెంటనే చేయించుకోవాలని చెప్పారు. అనంతరము అయా గ్రామాల్లో ర్యాలీలు చేపట్టారు.

## ఈవిఎం గోడౌన్లను రాజకీయ ప్రతినిధుల సమక్షంలో పరిశీలన

**కర్నూలు న్యూసిటి, మే 5, ప్రభాతవార్త:** ఈవిఎం గోడౌన్‌లను రాజకీయ ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి డా.సృజన పరిశీలించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ ప్రాంగణంలో ఈవిఎం గోడౌన్‌లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టరు మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.సృజన, డిఆర్వో నాగేశ్వర్‌రావుతో కలిసి పరిశీలించారు. అనంతరం కలెక్టరు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం అదేశాల మేరకు కలెక్టరేట్‌లోని గోడౌన్‌లను మరియు స్ట్రాంగ్ రూంలను ప్రతి మూడు నెలలకోకసారి పరిశీలించడం జరుగుతుందని అందులో భాగంగా శుక్రవారం కూడ రాజకీయ ప్రతినిధుల సమక్షంలో పరిశీలించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కలెక్టరు వెంట డిఆర్వో నాగేశ్వర్‌రావు, ఎన్నికల డిప్యూటి తహశీల్దార్ మురళీ, టిడిపి, బిజెపి, బిఎస్పీ, కాంగ్రెస్ పార్టీల ప్రతినిధులు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెప్పుకోవడానికి మాత్రమే జగనన్న కాలనీ..రోడ్డు లేవు..డ్రైనేజీలు లేవు..!

### - ఎల్‌ఎల్‌సి మాజీ చైర్మన్ బసాపురం రామస్వామి

**ఆదోని రూరల్, మే 5, ప్రభాతవార్త :** జగనన్న కాలనీ అని చెప్పుకోవడానికి మాత్రమేని కాలనీలో వెళ్లడానికి రోడ్డు లేవు గరుసు రోడ్డు వేశారు కానీ డ్రైనేజీలు కూడా లేకపోవడంతో ఎక్కడ నీరు అక్కడే ఆగిపోతున్నాయని ఎల్‌ఎల్‌సి మాజీ చైర్మన్ బసాపురం రామస్వామి అన్నారు. 245ఇళ్లకు ఒక ఇంటికి రూ.1లక్ష80వేలు ఒక వర్షానికే ఇలా కూలిపోతే ఎలాగని ప్రశ్నించారు. టిడిపి ఆద్వర్యంలో 2సెంట్లు ఇచ్చారు దాన్ని ఒకటిన్నర సెంటు చేశారు ఇల్లు కట్టడం లబిదారులకు కూడా తెలపడం లేదని ఇది చాలా భాదాకరమన్నారు. టిడిపి ఆద్వర్యంలో ఇచ్చిన స్థలానికి జగనన్న కాలనీ అని పేరుపెట్టారు ఇంత జరుగుతున్నా కానీ ఏ అధికారి పట్టించుకోవడం లేదన్నారు. పిల్లర్లు రెండు అడుగులు మాత్రమే తవ్వారని కట్టిన వాటికి క్యూరింగ్ చేయడానికి నీరు కూడా లేవని ఎవరిది ఇల్లు అని కూడా తెలియదన్నారు. రాబోవు రోజుల్లో టిడిపి అధికారంలోకి వచ్చాక వీటన్నింటిని పూర్తి చేస్తామన్నారు.

## క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

### :- ఎల్లార్తి మాజీ సర్పంచ్ సునీత

**హొళగుంద, మే 5, ప్రభాతవార్త :** క్రీడా పోటీల్లో క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని రాయలసీమ కోఆర్డినేషన్ కమిటీ రాష్ట్ర నాయకులు అర్జున్, ఎల్లార్తి మాజీ సర్పంచ్ సునీతలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో అర్జున్ యువసేన ఆద్వర్యంలో నిర్వహించిన ఎస్ఎస్‌వి క్రికెట్ టోర్నమెంట్‌లో 30జట్లు పోటీ పడగా అందులో ఎల్లార్తి గ్రామానికి చెందిన రెండు టీంలు అర్జున్ యువసేన మరియు తారక్ టీంలు ఫైనల్‌కు వెళ్లగా విన్నర్‌గా తారక్ టీం, రన్నరప్‌గా అర్జున్ యువసేన టీంలు గెలుపొందాయన్నారు. విజేత తారక్ టీంకు ఎల్లార్తి మాజీ సర్పంచ్ సునీత, భర్త తిమ్మప్ప, గ్రామస్తుల చేతుల మీదుగా మొదటి బహుమతి రూ.15వేలు, రెండో బహుమతి రూ.10వేలు అందచేశారు. అలాగే క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించిన ఎల్లార్తి అర్జున్‌కు నాయకులు రాజు, ప్రతాప్, అర్జున్‌కుమార్‌లు కృతజ్ఞతలు తెలిపి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు గాదిలింగ, మోహన్, మధు, హరికృష్ణ, మధురెడ్డి, రాజు, శరణ తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు : సెబ్ సిఐ వెంకట్

**ఆలూరు, మే 5, ప్రభాతవార్త :** ప్రశాంతమైన గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని సెబ్ సిఐ వెంకట్ హెచ్చరించారు. శుక్రవారం కర్నూలు జిల్లా ఎస్పీ జి కృష్ణకాంత్, సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ ఆదేశాల మేరకు ఆలూరు మండల పరిధిలోని అరికెర తాండ గ్రామ సమీపంలో ఉన్న కొండ గుహల్లో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 100లీటర్ల బెల్లం ఊటను వారు ధ్వంసం చేశారు. అలాగే ఈ నెల 10వ తేదీన కర్ణాటక రాష్ట్రంలో జరుగనున్న ఎన్నికల సందర్భంగా నాటుసారాను సేవానాయక్ అనే వ్యక్తి తరలిస్తుండగా దాడి చేసి పట్టుకుని అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలూరు ఎస్ఐ డాక్టర్ నాయక్, ఎక్సైజ్ ఎస్ఐ రాజశేఖర్, ఏఎస్ఐ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## సంప్రదాయబద్దంగా మల్లమ్మ జయంతి

**శ్రీశైలంప్రాజెక్టు, మే05, ప్రభాతవార్త :** శ్రీశైల మల్లికార్జునస్వామివారి పరమ భక్తులతో ఒకరైన మల్లమ్మ వారి జయంతోత్సవం వైశాఖపౌర్ణమిని పురస్కరించుకొని గోశాల సమీపంలో గల హేమారెడ్డి మల్లమ్మ(మల్లమ్మ కన్నీరు) మందిరంలో శుక్రవారంనాడు స ంప్రదాయబద్దంగా జయంతిని నిర్వహించడం జరిగింది. ఈ జయంతి పూజ కార్యక్రమంలో శ్రీశైలందేవస్థానం ఈఓ సుదనకుంట లవన్న పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లమ్మవారికి పంచామృత అభిషేకం, జలాభిషేకం, తదితర విశేషపూజలు జరిపించబడ్డాయి. ఈ విశేష కార్యక్రమంలో భాగంగా ముందుగా జయంతోత్సవ సంకల్పం పఠించబడింది. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం స్తోత్ర పారాయణలతో మల్లమ్మవారికి అభిషేకం, అర్చన జరిపించబడ్డాయి. చివరగా మల్లమ్మను స్తూతిస్తూ పలు భక్తిగీతాలు అలాపించబడ్డాయి. మల్లమ్మకు బాల్యం నుండే మల్లికార్జునస్వామివారిపై భక్తి అలవడింది. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కార్యనిర్వహణాదికారి ఎం.హరిదాసు, శ్రీస్వామివార్ల ప్రధానార్చకులు హెచ్.వీరస్వామి, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాలను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి

### :- వ్యవసాయాధికారి వెంకటరాముడు

**పత్తికొండ, మే 5, ప్రభాతవార్త :** పత్తి విత్తనాలు, ఇతర విత్తనాలను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని మండల వ్యవసాయాధికారి వెంకటరాముడు తెలిపారు. శుక్రవారం పత్తికొండలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల దుకాణాలను ఏఓ తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అధిక ధరలకు అమ్మినట్లు తమ దృష్టికి వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కావున విత్తనాలను అమ్మకం ప్యాకెట్లపై ఉన్న ఎమ్మార్పీ ధరలకే అమ్మాలన్నారు. ఎవరైనా రైతులు బిల్లు లేకుండ పత్తి విత్తనాలు షాపులో కొనుగోలు చేస్తే వారిపై రాతపూర్వకంగా కంప్లైంట్ చేస్తే కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కావున పత్తి విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు అమ్మిన వారి దగ్గర నుంచి కచ్చితంగా రశీదు పొందాలన్నారు. అలాగే కొన్న పత్తి విత్తనాల ప్యాకెట్, బిల్లును పంట అయిపోయే వరకు రైతు తమవద్దే ఉంచుకోవాలని సూచించారు. ఎవరైనా అధిక ధరలకు అమ్మినట్లు తెలిస్తే వారిపై చర్యలు తీసుకుని లైసెన్స్ రద్దు చేస్తామన్నారు.

## ఉపాది పథకముపై కేంద్రము సీత కన్ను- దర్నాకు సిద్దంకండి

**కోవెలకుంట్ల, మే 5, ప్రభాతవార్త :** జాతీయ ఉపాది హామీ పథకముపై కేంద్రములో అదికారములో ఉన్న బిజేపి ప్రభుత్వం సీత కన్ను వహిస్తు ందని కూలీలంతా దరా న్కు సిద్దం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సుదాకరు పిలుపు నిచ్చారు. శుక్రవారము కోవెలకుంట్ల పట్టణంలో కుంటలో పని చేస్తున్న ఉపాది కూలీలతో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సుదాకరు సమావేశము నిర్వహించారు. ఈసందర్బముగా అయన మాట్లాడుతూ ఉపాది కూలీలకు గతంలో మాదిరిగా ఉన్న సదుపాయలన్నింటినిన కేంద్రంలో అదికారములో ఉన్న బిజేపి ప్రభుత్వం తగ్గించిందని చెప్పారు. ముఖ్యంగా బర్జెట్‌లో 30శాతము కోత విదించిందని చెప్పారు. అలాగే కూలీలకు పనులు చేయు సమయంలో ఉండే సదుపాయలన్నింటికి పూర్తిగా తగ్గించడము చాలా అన్యాయమని చెప్పారు. కొత్తగా పెట్టిన పోటో యాప్ ద్వారా కూలీలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. పని చేసిన టెక్నికల్ ప్రాబ్లం వల్ల పోటో యాడ్ కాక పోతే కూలీ నష్టపోవాల్సిన దుస్థితి వస్తుందని చెప్పారు. అలాగే మౌలిక సదుపాయలుటెంట్‌సౌకర్యము, మజ్జిగ, మెడికల్ కిట్టు, ఓఅర్‌యస్ ప్యాకెట్లు మంచినీరురవాణా చార్జిలుసమ్మర్ అలవెన్సు పారా .పలుగు, సానాకులఅలవెన్సు బీమా సౌకర్యము లాంటి మొత్తం కోత విదించారని చెప్పారు. అందుకే ఈనెల 15వ తేదిని కలెక్టరు కార్యాలయం వద్ద చేస్తున్న దర్నా అందురావాలిని పిలుపు నిచ్చారు.

## పాణ్యం ఆటో కార్మికులను ఆదర్శంగా తీసుకోవాలి -డిఎస్పీ

**నంద్యాల క్రైం, మే 5, ప్రభాతవార్త:** నంద్యాల నుంచి పాణ్యం తిరిగే ఆటో కార్మికులు పట్టణంలోని ఆటో కార్మికులు ఆదర్శంగా తీసుకోవాలని డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం జంబులాపరమేశ్వరీదేవాలయంలో మే డే సందర్భంగా ఆటో కార్మికులకు డీఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, ఆర్టీఓ శివారెడ్డి చేతుల మీదుగా యూనిఫాం పంపిణి చేశారు. ఈసందర్బంగా మద్యం సేవించి ఆటోలు నడపరాదు, ఓవర్‌లోడ్‌తో ప్రయాణికులను ఎక్కించుకోనరాదని సూచించారు. ఆటో ఎక్కిన ప్యాసింజర్లతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి తమ గమ్యస్తానాలకు చేర్చాలన్నారు. కొంత మంది అకతాయిలు ఆటోలను బాడుగలకు తీసుకొని అరాచకాలకు పాల్పడుతున్నారని అటువంటి వారిపై జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈకార్య క్రమంలో పాణ్యం ఆటో కార్మికులు కోటేశ్వర్‌రావు, ఇలియాస్, కొళాయి, మహేష్, రంగ, మద్దిలేటి, పవన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

**మాధవరం(మంత్రాలయం), మే 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాధవరం అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్‌సిఐ జయరాం నాయుడు శుక్రవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు ఆదోని మండలం జాలమంచి గ్రామానికి చెందిన గవిగట్టు మునీంద్రమ్మ అనే మహిళ కర్ణాటక మద్యం తీసుకువస్తున్నారన్న సమాచారంతో తమ సిబ్బందితో తనిఖీ చేయించి మద్యాన్ని పట్టుకున్నట్లు చెప్పారు. ఈ మమహిళ వద్దనుండి 336 ఒరిజినల్ ఛాయిస్ టెట్రా పాకెట్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. మహిళపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

## కన్నుల పండుగగా రేణుకా ఎల్లమ్మ రథోత్సవం

**వెల్దుర్తి, మే5, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలో వెలసిన రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో శుక్రవారం ఎల్లమ్మ తిరుణాల మహోత్సవాలు బొమ్మనకుటుంబీకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. బొమ్మన కుటుంబీకుల ఇంటి ఆడపడుచుగా పిలువబడే రేణుకా ఎల్లమ్మ అమ్మవారికి ముందుగా బొమ్మన కుటుంబీకుల ఇళ్ల నుంచే బోణాలు, పూజాసామాగ్రి తీసుకెళ్లారు. అనంతరం పట్టణంలోని మహిళభక్తులు పెద్దఎత్తున హాజరై అమ్మవారికి బోణాలు సమర్పించారు. సాయంత్రం అమ్మవారి రథోత్సవ కార్యక్రమం అశేషభక్తజనుల నడుమ బొమ్మనకుటుంబీకుల చేతుల మీదుగా నిర్వహించారు. అమ్మవారి రథోత్సవం ఉత్సవమూర్తుల ఊరేగింపుతో నిర్వహించారు. అమ్మవారికి, ఉత్సవమూర్తులకు వారు ప్రత్యేకపూజలు చేశారు. బొమ్మన కుటుంబీకులే పల్లకిలో ఉత్సవమూర్తులను మోస్తూ రథం వద్దకు తీసుకెళ్లారు. బలిహారం అనంతరం భక్తులతో వారు కలిసి రథాన్ని లాగారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి పోలీస్ బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలుబొమ్మన నరేంద్రనాథరెడ్డి, బొమ్మనదశరథరామిరెడ్డి, బొమ్మనసుబ్బారెడ్డి, బొమ్మనశివశంకర్‌రెడ్డి, బొమ్మనపెద్దిరెడ్డి, బొమ్మనరాజశేఖర్‌రెడ్డి, బొమ్మనరవిరెడ్డి, బొమ్మన రఘురెడ్డి, బొమ్మనసుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే దుకాణాల సీజ్ తప్పదు-ఏఓ అక్బర్‌బాష

**వెల్దుర్తి, మే5, ప్రభాతవార్త :** ఎరువులను, పిచికారి మందులను, విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే దుకాణాల సీజ్ తప్పదని మండల వ్యవసాయాధికారి ( ఏఓ ) అక్బర్‌బాష సీడ్స్, ఫెస్టి సైడ్స్, ఫర్టిలైజర్స్ దుకాణదారులకు హెచ్చరించారు. పట్టణంలోని బాలాజీ సీడ్స్, ఫెస్టీసైడ్స్, ధరణి ఫర్టిలైజర్స్, ధనలక్ష్మీ సీడ్స్, ఫెస్టిసైడ్స్ ఎరువుల దుకాణాలను శుక్రవారం ఏఓ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ ఆయా దుకాణాలలో రికార్డులు పరిశీలించారు. స్టాకు, సేల్స్ రిజిష్టర్‌లను చూశారు. అనుమతులు లేని విత్తనాలు అమ్మితే క్రిమినల్ కేసులు తప్పవన్నారు. విధిగా స్టాకు, ధరల పట్టికల బోర్డు దుకాణాల ముందు ఏర్పాటుచేయాలన్నారు. ఈ పాస్ మిషన్ ద్వారానే లావాదేవీలు జరపాలన్నారు. ఎరువులు, పిచికారి మందులు, విత్తనాలు కొనుగోలు చేసినప్రతి రైతుకు తప్పనిసరిగా బిల్లు వేసి ఇవ్వాలన్నారు. ప్రభుత్వ అనుమతి ఉన్న వాటినే అమ్మాలన్నారు. రైతులకు విత్తనాలు విక్రయించే సమయంలో లాట్‌నెంబర్, ఇతర సమాచారాన్ని కనపరచి తప్పనిసరిగా బిల్లు వేసి ఇవ్వాలన్నారు. నిబంధనలు కాదని ఇష్టానుసారం విక్రయాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

## అభయాంజనేయస్వామి విగ్రహ నిర్మాణానికి విరాళం అందజేత

**వెల్దుర్తి, మే5, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలో జాతీయరహదారి ప్రక్కన నూతనంగా నిర్మిస్తున్న అభయాంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం న్యాయవాది సంజీవరెడ్డి, వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో అభయాంజనేయస్వామి విగ్రహ నిర్మాణానికి న్యాయవాది సంజీవరెడ్డి, వెల్దుర్తి ఎస్సైతో కలిసి ఆలయ గురుస్వామి రామాంజనేయులుకు రూ.10వేల రుపాయల విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలయ గురుస్వామి వారిని శాలువ, పూలమాలలతో సన్మానించారు. తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సువర్ణ అధ్యాయాన్ని లిఖించింది

**నంద్యాల క్రైం, మే 5, ప్రభాతవార్త:** ఎంతో చరిత్ర ఉన్న నంద్యాల ప్రభుత్వ ఈఎస్‌సి పాలిటెక్నిక్ కళాశాల చరిత్రలో ఒక సువర్ణ అవకాన్ని లిఖించిందని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ఎర్కొన్నారు. శుక్రవారం జాబ్‌మేళా నిర్వహించారు. ఇందులో 210 కంపెనీలు రాగ విద్యార్థులకు వివిధ కంపెనీల్లో 295 మందికి ఉద్యోగాలు లభించాయి. ఈసందర్భంగా కళాశాలలో అభినందన సభను ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ కల్పనలో విప్లవాత్మకమైన కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. సిల్క్‌డెవలప్‌మెంట్ కార్యక్రమాలు ఏర్పాటుచేయడం వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస ప్రసాద్, వైస్ చైర్మన్ పాంషావలి, వైసీపీ నాయకులు సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలి

**హాలహర్వి, మే 5, ప్రభాతవార్త :** కార్డుదారులకు రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలని ఆర్ఐ రామారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన హాలహర్విలో రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. కీ రిజిస్టర్, కార్డుదారుల సంఖ్య తదితర రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్డుదారులకు రేషన్ బియ్యం పంపిణీ చేయడంలో డీలర్లు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్డుదారులకు ప్రభుత్వం అందించే బియ్యం, చక్కెర, కందిపప్పు సరుకులు అందించాలన్నారు. రేషన్ బియ్యం పంపిణీలో అవకతవకలు జరిగితే డీలర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి నెల డీలర్లు గడువు తేదీలోపు డిడిలు చెల్లించాలని ఆదేశించారు. కార్డుదారులతో బయోమెట్రిక్‌లో తప్పనిసరిగా వేలిముద్రలు వేయించుకోవాలని సూచించారు.

## ఈక్రాప్ నమోదు సక్రమంగా చేయాలి

**హాలహర్వి, మే 5, ప్రభాతవార్త :** ఖరీఫ్‌లో సాగుచేసిన పంటల ఈక్రాప్ నమోదును సక్రమంగా చేయాలని తహశీల్దార్ మల్లికార్జున అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఆయా గ్రామాల విఆర్‌ఓలకు ఈక్రాప్ నమోదుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఆర్‌ఓలు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు పొలాలకు వెళ్లి రైతు సాగు చేసిన పంటలను గుర్తించి ఈక్రాప్ యాప్‌లో సాగు చేసిన పంట వివరాలు, రైతు ఆధార్ తదితర వివరాలు నమోదు చేయాలని విఆర్‌ఓలకు ఆదేశించారు. ఈక్రాప్ చేసిన పంటలకు మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తిస్తాయన్నారు. ఈక్రాప్ నమోదులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం కార్యక్రమం వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల విఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం నిర్వీర్యానికి కుట్ర

### :- ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వీరశేఖర్

**తుగ్గలి, మే 5, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో పేదప్రజలకు ఆసరాగా ఉన్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యానికి కుట్ర జరుగుతుందని కాపాడుకునేందుకు ఐక్యంగా ఉద్యమిద్దామని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వీరశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం ఏపి వ్యవసాయ కార్మిక సంఘం సమావేశానికి శ్రీరాములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు కేంద్రం 2023-24యూనియన్ బడ్జెట్ కేటాయింపుల్లో ఎంజిఎన్‌ఆర్‌ఈజిపి పథకానికి భారీ కోత విధించిందన్నారు. వందరోజుల పని కల్పించేందుకు ఉపాధి హామీ పథకానికి రూ.2.72లక్షల కోట్లు అవసరమని ఒక అంచనా ఎంజిఎన్‌ఆర్‌ఈజిపి కింద వేతన జాబితాలను ఎస్‌సి, ఎస్‌టి ఇతరులు అనే క్యాటగిరీలుగా విభజించాలని మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను కోరిందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రతిఒక్కరు ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రంగరాజు, నాయకులు భాస్కర్, మల్లికార్జున, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రమణీయం.. కోసిగయ్య రథోత్సవం..

### -కన్నుల పండువగా పుష్ప యాగం..

### -భారీగా తరలి వచ్చిన భక్తులు, నూతన వధూవరులు....



**కోసిగి, మే 5, ప్రభాతవార్త :** కోసిగి మండల ప్రజలకు ఇలవేల్పు అయిన శ్రీ కోసిగయ్య(ఆంజినేయ స్వామి) రథోత్సవం శుక్రవారం సాయంత్రం అత్యంత వైభవంగా రమణీయంగా జరిగింది. వంశ పరంపర సాంప్రదాయమైన దొర వంశీకులు శ్రీనివాసులదొర, బసవరాజుదొరలు, అలాగే దేవాలయ నిర్వహణాధికారి దినేష్ కుమార్ ఆధ్వర్యంలో రథోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.. కాగా ఉదయం నుండే స్వామి వారికి స్థానిక ఆంజినేయం స్వామి దేవాలయం నందు అర్చకులు పూర్ణహుతి, ధ్వజారోహణ, ద్వాదశ ఆరాధన నిర్వహించి సాయంత్రం కోసిగయ్య దేవాలయం నుండి ప్రత్యేక పల్లకిలో స్వామివారిని తీసుకుని వచ్చి రథానికి దొర వంశీకుల కుటుంబం నుంచి కుంభం తీసుకురావడంతో పాటు గుమ్మడి కాయ కొట్టడడం జరిగింది.. అనంతరం స్థానిక తేరు మైదానం నందు పుష్పయాగం, చక్రతీర్థం గావించి వేలాది భక్తుల మధ్య రథాన్ని లాగారు. ఈ రథోత్సవంలో కొత్తగా పెళ్లి చేసుకున్న నూతన వధూ, వరులు జంటగా స్వామి వారి రథానికి భక్తి శ్రద్దలతో పూజిస్తే వచ్చే సంవత్సరంలోపు సంతానం కలుగుతుందని ఇక్కడి వారి విశ్వాసం. దీంతో కొత్తగా వివాహం చేసుకున్న నూతన జంటలు ఈ రథోత్సవంలో పాల్గొని పూజించారు. అంతేకాక వేలాది మంది భక్తుజనులు హాజరై స్వామి వారి రథాన్ని లాగడానికి పోటీ పడ్డారు. తేరు మైదానంలో వ్యాపార సముదాయాలు నిర్మించడంతో ఈ ప్రాంతానికి కాస్తా శోభ సంతరించుకుంది.. ఈ రథోత్సవం చూడడానికి భక్తులు, ప్రజలు వ్యాపార సముదాయల భవనాలపై నుండి వీక్షించారు.. దీంతో ఏలాంటి తొక్కిసలాట గానీ, అల్లర్లు గానీ చోటు చేసుకోలేదు.. ఈ రథోత్సవ వేడుకల్లో ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి తరుపున మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలను నిర్వహించారు.. ఈయనతో పాటు ఎంపీపీ లవకుశ ఈరన్న, సింగల్‌విండో అధ్యక్షులు మఠం మహంతేష్‌స్వామి, సీనియర్ నాయకులు నాడిగేని నరసింహులు, మాణిక్యరాజు, మాజీ ఎంపీపీ భీమక్క, మాజీ జెడ్‌పిటిసి మంగమ్మలు పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ ఎరిసావలి నేతృత్వంలో కోసిగి ఎస్ఐ రాజారెడ్డి, పెద్దకడబూరు ఎస్ఐ శ్రీనివాసులు, కౌతాళం ఎస్ఐ నరేంద్ర కుమార్‌రెడ్డి, మాధవరం ఎస్ఐ కిరణ్‌బాబులు పూర్తి స్థాయిలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ రథోత్సవంలో ప్రజలు, భక్తులు అత్యంత ఉత్సహంగా పాల్గొని స్వామి వారికి తమ మొక్కులు చెల్లించుకున్నారు.. కాగా ఈ రథోత్సవానికి సంబందించి దొర వంశీకులైన శ్రీనివాసులురాజు దొర. బసవరాజు దొరల నేతృత్వంలో కన్నుల పండుగగా కొనసాగింది.. అంతేకాక ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది.



# తండా గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం



**అవుకు,మే5,ప్రభాతవార్త:** అవుకు మండలం కునుకుంట్ల సచివాలయ పరిధిలోని మర్రికుంటతండా,ఇస్రానాయక్‌తండా,మండేనాయక్‌తండా గ్రామాల్లో శుక్రవారం బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆయా గ్రామాలకు చేరుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి గ్రామ ప్రజలు పూలమాలలతో ఘనస్వాగతం పలికారు.అలాగే గ్రామంలోని మహిళలు మంగళహారతులు పట్టి గ్రామంలోనికి ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికి వెళ్లి జగనన్న అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ అర్హులైనవారు ఎవరైనా ఉంటే వారికి పథకాలు రాకుంటే అలాంటి వారికి పరిష్కారం చూపాలని సచివాలయ ఉద్యోగులను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి గ్రామాలల్లో,పట్టణాల్లో ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని ఎక్కడికి వెళ్లినా కూడా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఇంకా కొంత మందికి ఎక్కడైనా సాంకేతిక కారణాల వల్ల సంక్షేమ పథకాలు రానివారికి పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.పాదయాత్రలో ఇచ్చిన హామీలల్లో ఇప్పటికే 99శాతం మేర నెరవేర్చిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని చెప్పారు.నిత్యం ప్రజల కోసం కష్టపడే నాయకుడు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.అలాంటి నాయకుడిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుంటే మనమందరం సంతోషంగా పార్టీలకు,కులాలకు,మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ది పొందడం జరుగుతుందని ఆయన తెలిపారు.వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామ్మోహ న్‌రెడ్డి,అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, ఎంపిడివో ఆజాంఖాన్,ఏవో ప్రసాదరావు,ఈవోఆర్డీ రామకృష్ణవేణి, వెటర్నరీ డాక్టర్ భారతిదేవి,ఏఈలు కృష్ణమూర్తి,పక్కీరయ్య,అవుకు మండల సచివాలయ కన్వీనర్ తల్లం సుబ్రహ్మణ్యం,మూడు గ్రామాల సర్పంచ్ దేవిబాయి,వైఎస్సార్‌సీపీ నాయకులు పురుషోత్తంనాయుడు,చౌడయ్య,లక్ష్మ నాయక్,రాముడు నాయక్,కంబగిరి రాముడు,రామాంజినాయక్,హరినాయక్ ,కుళాయి నాయక్,దేవులా నాయక్,దౌజనాయక్,హేమ్లు నాయక్,రాజునా యక్, బాబీ నాయక్,అండు నాయక్,చం ద్రనాయక్, రాజానాయక్,మద్దిలేటి నాయక్,కిట్టు నాయక్,బాబు నాయక్,తిరుపాల్ నాయక్,గోరంట్ల సుబ్బరాయుడు, పి.కృష్ణయ్య,పెద్దిరాజు,కిట్టు,మనోహర్,సచివాలయ సిబ్బంది, వలంటీర్లు,ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్



**తుగ్గలి,మే 5,ప్రభాతవార్త :** ఇరుపక్షాలను ఆనందంగా ఉంచడమే లోక్‌అదాలత్ లక్ష్యమని పత్తికొండ రూరల్ సిఐ రామకృష్ణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన తుగ్గలిలోని స్థానిక పోలీస్‌స్టేషన్ నందు ఎస్ఐ మల్లికార్జునతో కలిసి జాతీయ లోక్‌అదాలత్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కరించేందుకు సంబంధిత కక్షదారులను స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్బంగా సిఐ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో కేసులను రాజీ కుదుర్చుకుని సమయాన్ని ఆదా చేసుకుని,ఆర్థిక ఇబ్బందుల నుంచి విముక్తి కావాలని కక్షదారులకు సూచించారు. రాజీ ద్వారా పరిష్కరించదగ్గ కేసులన్నింటికీ లోక్ అదాలత్‌లో పరిష్కరిస్తున్నామన్నారు. ఇరుపక్షాల పరస్పర ఒప్పందంతోనే కేసులు పరిష్కారం జరుగుతుందన్నారు. సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నరసప్ప,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ



**మంత్రాలయం,మే 5,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొత్త రాంపురం గ్రామంలో నూతన ఎస్‌సి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి శుక్రవారం భూమిపూజ చేశారు.ఎంఎల్ఏ ప్రత్యేక చొరవతో సుమారు రూ.10 లక్షల ఎంఎల్ఏ నిధులతో ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టినట్లు ఎంఎల్ఏ తెలిపారు.ముందుగా ఎంఎల్ఏకు గ్రామ ఎస్‌సి సోదరులు మంగళ వాయిద్యాలు,మేళతాళాలు,బాణసంచాతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం దుశ్శాలువా,పూలమాల వేసి ఎంఎల్ఏను సత్కరించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ఎస్‌సిల అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని హామీ ఇచ్చారు.ఎస్‌సిలకు మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,సంఘకాపరి యేసయ్య,మలాకి అధిక సంఖ్యలో ఎస్‌సి సోదరులు పాల్గొన్నారు.

## నేడే పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలు

**నంద్యాల విద్య, మే 5, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి పబ్లిక్‌పరీక్ష ఫలితాలను శనివారం 11 గంటలకు విడుదల చేయనున్నట్లు పరీక్షల డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి ప్రత్యే క ఉత్తర్వులు జారీచేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్సా సత్యనారాయణ చేతుల మీదుగా ఈ ఫలితాలు విడుదల కానున్నాయి. జిల్లాలోని 125 పరీక్షకేంద్రాల్లో 22,797 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 2.74 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఫలితాలను తొందరగా విడుదల చేయడంతో విద్యాశాఖ ప్రత్యే క కృషిచేసిందని తెలిపారు. ఫలితాలను బోర్డు అఫ్ సెకండరీ ఎడ్యూకేషన్ వెబ్‌సైట్‌లో చుసుకోవచ్చున్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులు నిరుత్సాహపడకుండా ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడకుండా తిరిగి పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసు_ందని విద్యార్థుల భవిష్యత్తు ఎంతో ఉన్నతమైందని తల్లిదండ్రులపై ఎన్నో అశలు పెట్టుకుంటారని వారి ఆశలను వమ్ముచేయకుండా కష్టపడితే ఫలితం వస్తుందన్న నమ్మకంతో చదవాలని జిల్లా విద్యాశాఖాధికారి అనురాధ విద్యార్థులకు సూచించారు.

## యువగళం పాదయాత్రలో మాజి ఎమ్మెల్యే బుడ్డా



**ఆత్మకూరు మే 05, ప్రభాతవార్త :** ఆత్మకూరు తెలుగుదేశం పార్టి జాతీయప్రదాన కార్యదర్శి నార లోకేష్ బాబు ను శ్రీశైల నియోజికవర్గం మాజి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి యువగళం పాదయాత్రలో కలవడమైనది. లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్రలో భాగంగా రాష్ట్రంలో రాక్షస సైకో పాలనలో ప్రజలు పడుతున్నా ఇబందులను తెలుసుకునేందుకు, వారిని చైతన్యం చేసెందుకు 400 రోజులు 4 వేల కిలోమీటర్లు తలపెట్టిన యువగళం పాదయాత్ర పాణ్యం నియోజక వర్గంలో కొనసాగుతుంది. గురువారం శ్రీశైలం మాజి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మరియు జోనల్ ఇంచార్జి అమర్‌నాధ్‌రెడ్డి, బనగానపల్లె మాజి ఎమ్మెల్యే బిసి జనార్దన్‌రెడ్డి గార్లతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా శ్రీశైల నియోజికవర్గంలో లోకేష్ బాబు యువగళం పాదయాత్రపై వారితో చర్చించారు.

## అక్రమ మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపుతాం ; డీయస్పీ

– అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



**ఆదోనిటౌన్, మే05, ప్రభాతవార్త ;** అక్రమ మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపుతామని డీయస్పీ వినోద్‌కుమార్ అన్నారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడుతూ అక్రమ మదాన్ని నివారిస్తున్నామన్నారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయంలో ఆదోని పట్టణంలోని రణమండల కొండలోని యల్లమ్మ ఆలయంకు వెళ్లే వై.జంక్షన్ నందు ఆదోని పట్టణ సీఐ విక్రమసింహా, హెడ్‌కానిస్టేబుళ్లు వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా యల్లమ్మ కొండవైపు నుంచి ఏపీ21టీవీ 1135 అనే నంబర్ గల ప్యాసింజర్ ఆటోలో బోయ గేరికి చెందిన వడ్డే నరసింహా, బలిజ లక్ష్మిలు ప్రయాణిస్తున్న ఆటోను తనిఖీ చేయగా, సదరు ఆటోలో కర్ణాటక మద్యం 35 బాక్సులు 3360 (90ఎం.ఎల్) టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పరు. పట్టుబడిన మద్యం మార్కెట్ విలువ సుమారు రూ.2.65 లక్షలు ఉంటుందన్నారు. అలాగే వీరికి సహకరించి పరారీలో ఉన్న గుండా అనే వ్యక్తి కోసం గాలిస్తున్నట్లు చెప్పారు. అక్రమ మద్యం సరఫరా కాకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పోలీసుల కళ్లు గప్పి అడ్డదారిలో రవాణా చేయాలనుకున్నా వదిలే ప్రసక్తే లేదని, ఎంతటి వారినైనా అదుపులోకి తీసుకుని శిక్షిస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో హెడ్‌కానిస్టేబుళ్లు మద్దిలేటి, హాజీ, కానిస్టేబుళ్లు రంగస్వామి, నాగరాజులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో అలర్టుగా ఉండాలి : ఎస్పీ

**నంద్యాల క్రైం, మే 5, ప్రభాతవార్త:** శాంతిభద్రతల పర్యవేక్షణలో అలర్టుగా ఉండాలని నిత్యం విద్యార్థులుగా ఉంటూ సమాజంలో చట్టపరిధిలో జరుగుతున్న సమస్యలపట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మొబులైజేషన్ కార్యక్రమం ముగింపురోజు కార్యక్రమం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. కానిస్టేబుల్ నుంచి ఆఫీసర్ క్యాడర్‌ను అయన అభినందించారు. ఉన్న సౌకర్యాలు ఉపయోగించుకొని మీరు ధైర్యంగా పట్టుదల అంకటిత దీక్షతో రెండు ఫేసులుగా మొబులైజేషన్ కార్యక్రమం నిర్వహించడం చాల సంతోషంగా ఉందన్నారు. నిరంతరం వ్యక్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. అవరోధాలను అధిగమించే విధంగా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు జిల్లా ఏర్పడిన తరువాత మొట్టమొదటి సారిగా ఈకార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా సాయిద పోలీస్ బలగాలు సద్వినియోగంచేసుకొని క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తు పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు. మొబిలైజేషన్ కార్యక్రమం అనేది రీప్రెస్‌మ్మెంట్ కోర్సులాంటిందని చెప్పారు. ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేరు ్చకున్న తర్ఫీదు అంశాలను మరోసారి గుర్తుచేసుకుంటూ మరింత సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. పోలీస్ ఉద్యోగం విధి నిర్వహణలో సవాళ్ళతో



కూడుకున్నందన్నారు. ఆరోగ్యనికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఫైరింగ్, డ్రిల్, కవాతు, మాబ్‌కంట్రోల్ ప్రముఖుల బందోబస్తు తదితర విధులు మరింత సమర్తవంతంగా ఎలా నిర్వహించాలో దిశనిర్దేశాన్నిచేశారు. ఈకార్య క్రమంలో అడిషనల్ ఎస్పీ రమణ, ఏఎస్పీ చంద్రబాబు, డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసరావు, దిశ పోలీస్‌స్టేషన్ డిఎస్పీ మారుతీరావు, ఏఆర్ డిఎస్పీ రంగముని, రిజర్వు ఇన్‌స్పెక్టరు సుధాకర్, ఆర్ఎస్‌లు అల్లావుద్దిన్, వీరన్న, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా శ్రీదేవి,భూదేవి సమేత చెన్నకేశవస్వామి కళ్యాణ మహోత్సవం

**బేతంచెర్ల,మే5,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎంబాయి గ్రామంలో వెలసిన శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి కళ్యాణ మహోత్సవం వైశాఖ మాసం పౌర్ణమిని పురస్కరించుకుని కన్నులపండువగా శుక్రవారం నిర్వహించారు.అర్చకులు స్వామిఅమ్మవార్లకు తెల్లవారుజాము నుండే ప్రత్యేక పూజలు, అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మండపంలో లోకకళ్యాణార్థం శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి కళ్యాణ మహోత్సవాన్ని వేలాది మంది భక్తుల నడుమ నిర్వహించడం జరిగింది. అనంతరం సాయంకాలం శ్రీదేవి,భూదేవి సమేతంగా శ్రీ చెన్నకేశవస్వామి ఆశీన్నులైన రథాన్ని గ్రామ వీధుల గుండా బాలికలు,మహిళలు మాత్రమే గోవింద నామస్మరణతో లాగడం జరిగింది.మహిళలు మాత్రమే రథాన్ని లాగడం ప్రత్యేకంగా నిలిచింది.ఆయా కార్యక్రమాలల్లో ఈవో మద్దిలేటి,అర్చకులు పవనయ్య,అధిక సంఖ్యలో భక్తులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె,మే5,ప్రభాతవార్త:** పాణ్యం మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కొత్తూరు సు బ్రహ్మణ్యేశ్వరస్వామిని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది,ప్రధాన అర్చకులు నారాయణస్వామి,కృష్ణయ్యస్వామి,భాస్కరయ్యలు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా శ్రీ సుబ్రహ్మణే ్శ్వరస్వామి,నాగలింగేశ్వరస్వామికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని స్వామివారి శేషవ స్త్రాలతో ఘనంగా సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు.

## వాడ వాడలా కళ్ళకు కట్టినట్లు అభివృద్ధి



**కర్నూలు మున్సిపల్, మే 5, ప్రభాతవార్త:** నగరంలో వాడ వాడలా ప్రజల కళ్ళకు కట్టినట్లు అభివృద్ధి చేస్తున్నామని నగర మేయర్ బి వై రామయ్య, ఎమ్మెల్యే హాఫిజ్‌ఖాన్‌లు అన్నారు. శుక్రవారం నగరంలోని 3.44 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు మేయర్, ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. ఈసందర ్బంగా మేయర్‌మాట్లాడుతూ నగరంలోని మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం నెలకోల్పేందుకు ప్రణాళికాబద్దంగా ముందుకు వెళ్తున్నామన్నారు. నగర ప్రజలకు సకల సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా రూ.506 కోట్లతో నగర వ్యాప్తంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ మాట్లాడుతూ కర్నూలు నగరాన్ని బెస్ట్ సిటిగా తీర్చిదిద్దడమే తమ ద్యేయమన్నారు. కార్యక్రమంలో డిప్యూటి మేయర్ నాయకల్లు అరుణ, కార్పొరేటర్లు సిత్ర సత్యనారాయణమ్మ, సోంపల్లి కృష్ణకాంత్‌రెడ్డి, షేక్ అహమ్మద్, మౌలికరెడ్డి కైప పద్మలత, రాజేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం ప్రగతిపథంలో



**నంద్యాల క్రైం, మే 5, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని అభివృద్ధి సంక్షేమం అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం 42 వార్డు తెలుగుపేటలో ఆ వార్డు కౌన్సిలరు పిల్లి శిరీష, ఇంచార్జీ పిల్లి కిరణ్ అద్వర్యంలో గడప గడప ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడప కార్యక్రమం 99వ రోజు అయిందన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాలుగు సంవత్సరాల్లో అర్హత గల ప్రతిపేదవానికి సంక్షేమ పతకాలు ఇంటివద్దకే వస్తున్నాయన్నారు. ఇంతటి బృహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు అన్నారు. గడప గడప ప్రభుత్వ కార్యక్రమం ఒక ప్రజాసమస్యల పరిష్కార వారధి అన్నారు. ఈకార్యక్రమంలో వైస్‌చైర్మన్‌లు పాంషావలి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీలక్ష్మి నరసింహ స్వామి జయంతి వేడుకలు



**ఆత్మకూరు మే 05, ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలం కరివేణ మరియు నల్లకాల్వ మార్గ మద్యమంలో వెలిసిన శ్రీ లక్ష్మినరసింహస్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్వామి వారి జయంతి సందర్బంగా లోక కళ్యాణార్ధము శ్రీ స్వామి వార్లకు పంచ సూక్తములతో,పంచామృతములతో అభిషేకము విశేషఅలంకరణ, కుంకుమార్చనలు,కళ్యాణోత్సవము మరియు పల్లకి సేవలు స్వామి వారికి అంగరంగవైబవంగా జరపడమైనది.ఈ కార్యక్రమంలో శ్రీశైల నియోజికవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి హజరై స్వామి వారిని దర్శించుకొని, వేదపండితుల ఆశిర్వాదాలు పొందడమైనది. ఆలయకమిటి సభ్యులు,వైఎస్ఆర్సీపి నాయకులు,కరివేణ,నల్లకాల్వ గ్రామం భక్తులు పెద్దఎత్తున్న పాల్గోన్నారు.

## పెన్షనర్ల ఈకేవైసి కేవలం 40 శాతం మాత్రమే పూర్తి

**నంద్యాల విద్య, మే 5, ప్రభాతవార్త:** జిల్లాలో పెన్షనర్లందరు ఈకైవైసీ చేయించుకోవడానికి ఈనెల 10వ తేదిలోపు అఖరిగా రాష్ట్ర ట్రెజరీ అధికారులు అదేశాలు జారీచేశారని చాల మంది పెన్షనర్ల ఈకేవైసీ చేయించుకోవడంలో తాత్సారం చేస్తున్నారని ఇది మంచిది కాదని నంద్యాల అసిస్టెంటు ట్రెజరీ అధికారి సిహెచ్ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అదేశాల మేరకు పెన్షనర్లందరు ప్రభుత్వం నుంచి లభించే సేవలు అందుకోవడానికి వివరాలు తెసుకోవడానికి ఈకెవైసీ చేయించుకోవడం తప ్పనిసరి అన్నారు. దీని కొరకు అధార్‌తో అనుసంధానమైన ఫోన్‌నం. తప్పనిసరి అవసరమన్నారు. ప్రతిఒక్క పెన్షనరు పెన్షన్ తీసుకునే సంబంధిత ట్రెజరీ కార్యాలయం ద్వారా, ప్రభుత్వం ప్రవేశపెట్టిన వెబ్‌యాప్ నందు గానీ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. నంద్యాల సబ్‌ట్రెజరీ పరిధిలో 4200 మంది పెన్షనర్లు ఉన్నారని వీరిలో కేవలంలో 40 శాతం మంది మాత్రమే అధార్‌తో ఫోన్‌నం. అప్‌డెట్‌చేయించుకొని ఈకేవైసీ చేయించుకున్నారన్నారు. విదేశాల్లో ఉన్నప్పటికి మంచంపై లేవనేని పరిస్థితుల్లో ఉన్నప్పటికి ట్రెజరీ కార్యాలయానికి రాలేని పరిస్థితిలో ఉన్న వారు మీ సేవా కేంద్రంలో అధార్‌తో ఫోన్‌నం. లింకు చేయించుకుంటే సబ్‌ట్రెజరీలో వారి ఈకెవైసీ పూర్తిచేస్తామని తెలిపారు

## ఏపి మోడల్ స్కూల్‌లో 6వ తరగతికి దరఖాస్తులు

**జూపాడుబంగ్లా,మే 5,ప్రభాతవార్త:** జూపాడుబంగ్లా ఏపి మోడల్ స్కూల్‌లో 6వ తరగతి (2023-24) ప్రవేశానికి ఆసక్తి కలిగిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చునని ప్రిన్సిపాల్ దాసి రమేష్ తెలిపారు. ఈ నెల 9వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఆన్‌లైన్లో అప్లై చేసుకోవాలని తెలిపారు. ఎస్టీ, ఎస్సీ వారు రూ.75లు, ఓసి బీసి వారు రూ.150లు ఫీజ్ చెల్లించాలి. ఎగ్జామ్ తేదీ 2023 జూన్ 11వ తేదీ, ఎగ్జామ్ సెంటర్ జూపాడుబంగ్లా, సమయం ఉదయం 10గంటల నుండి 12 గంటల వరకు ఉంటుందని ఆయన తెలిపారు.

## మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యేను కలిసిన డియస్పీ



**ఆత్మకూరు,మే 5,ప్రభాతవార్త:** నూతనంగా ఆత్మకూరు డియస్పీగా భాద్యతలు చేపట్టిన ఎ.శ్రీనివాసరావు శుక్రవారం శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు, సబ్ డివిజన్ పరిధిలో సమస్యలపై చర్చించినట్లుగా తెలిసింది.

## హాలహర్విలో భారీ వర్షం..

:- బాపురం నుంచి గూళ్యం గ్రామానికి నిలిచిపోయిన రాకపోకలు

:- వేదావతి నదికి భారీగా వరదనీరు



**హాలహర్వి,మే 5,ప్రభాతవార్త :** మండల పరిధిలోని గూళ్యం,బాపురం తదితర గ్రామాల్లో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు వంకలు,వాగులు పొంగిపొర్లాయి. వేదావతి నదికి భారీగా వరదనీరు రావడంతో ఆంధ్ర,కర్ణాటకకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో గూళ్యం నుంచి కర్ణాటక సింధువళం,మోక,బళ్లారికి రాకపోకలు స్థంబించి పోయాయి. అలాగే బాపురం గ్రామసమీపంలో వంకకు భారీగా వరద నీరురావడంతో బాపురం గూళ్యం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడంతో ఆ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో భారీగా రోడ్డుపై వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## నేడే డైల్ యువర్ డియం

**నందికొట్కూరు,మే 5,ప్రభాతవార్త:** ప్రయాణికులు తమ అమూల్యమైన సలహాలు సూచనలు ఇచ్చేందుకు ఈ నెల 6వ తేదీన ఏ.పి.ఎస్. ఆర్టీసి డిపో మేనేజర్ డైల్ యువర్ డియం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుగా డిపో మేనేజర్ నాగేశ్వర్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు.ఉదయం 11.30 నుండి 12.30 వరకు జరిగే ఈ కార్యక్రమంలో ఫోన్ నెం. 9959225779పోన్ చేసి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తీసుకోవలసిన చర్యలు, సమస్యలు, సలహాలు ఇవ్వాలని ఆయన తెలిపారు.

## విశేషంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ

**శ్రీశైలంప్రాజెక్టు,మే05,ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం శుక్రవారం నాడు సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు దేవస్థానం ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజ జరిపించబడింది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది.తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది.ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ,పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

## ఉపాధి కూలీ మృతి



**నందికొట్కూరు,మే 5,ప్రభాతవార్త:** మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో ఉపాధికూలీ కాటెపోగు శ్యామలమ్మ(45) తీవ్ర అస్వస్థతకు మృతి చెందినట్లుగా కుటుంబసభ్యులు తెలిపారు. శుక్రవారం ఉదయం కాటెపోగు శ్యామలమ్మ ఉపాధి పనికి వెళ్ళింది. పని చేస్తుండగా హఠాత్తుగా అస్వస్థతకు గురి కాగా వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యలోనే చనిపోయినట్లుగా వారు తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎపిఓ అలివేలమ్మ, పంచాయితీ కార్యదర్శి, టి.ఏ.ఎఫ్ఎ మృత దేహాన్ని సంధర్శించి నివాళీలు అర్పించారు.

## ఎంఎల్ఏను మర్యాద పూర్వకంగా కలిసిన డిఎస్‌పి



**మంత్రాలయం,మే 5,ప్రభాతవార్త:**మంత్రాలయం ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డిని ఎమ్మిగనూరు నూతన డిఎస్‌పి సీతారామయ్య శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు.డిఎస్‌పి ఎంఎల్ఏ సొంత నివాసంలో కలిసి శాంతి భద్రతలపై చర్చించారు.ఎంఎల్ఏ డిఎస్‌పికి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.నియోజకవర్గంలో శా ంతిభద్రతలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.శాంతి భద్రతల విషయంలో తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు.వీరివెంట వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి,ఎస్ఐ వేణుగోపాల్‌రాజు తదితరులు ఉన్నారు.

## ఆస్పరి పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ



**ఆస్పరి,మే 5,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం జిల్లా ఎస్పీ జి కృష్ణకాంత్ ఐపిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. పోలీస్‌స్టేషన్‌లో గ్రామాల మ్యాప్‌ను పరిశీలించి సమస్యాత్మక ఫ్యాక్షన్ గ్రామాల గురించి అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లో ఏ కేసులు ఎక్కువ నమోదవుతున్నాయని అడిగారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎస్ఐకి తగిన సలహాలు,సూచనలు ఇచ్చారు. అనంతరం విలేకర్లు పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది కొరత ఉందని అలాగే పోలీస్‌క్వార్టర్స్ శిథిలావస్థకు చేరిందని అడుగగా స్పందించిన ఎస్పీ ్ర త్వరలోనే సిబ్బందిని భర్తీ చేస్తామన్నారు. శిథిలావస్థకు చేరిన పోలీస్ క్వార్టర్స్‌ను ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. ఈయనవెంట ఆస్పరి ఎస్ఐ వరప్రసాద్,ఏఎస్ఐ సుబ్బరాజు,సిబ్బంది వున్నారు.